ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 గురువారం 17 అక్టోబర్ 2024

Digital Edition

పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు

ప్రత్యేక రైలు

ప్రజాగొంతుకడెస్క్ కర్ణాటకలోనిపుణ్యక్షేత్రాలనుసందర్శించేందుకు డిసెంబర్ 5న భారత్ గౌరవ్ సౌత్ స్టార్ రైల్ ను ఏర్పాటు చేసినట్లు టూర్ టైమ్స్ రీజనల్ మేనేజర్ రమేష్ అయ్యంగార్, సౌత్‌అర్ రైల్ ప్రొటెక్ట్ డైరెక్టర్ విఘ్నేష్ తెలిపారు.మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైల్వే టూర్ పోస్టర్ను ఆవిష్కరించి వారు మాట్లాడారు. మార్గశిర మాసం సందర్భంగా నవ బృందావనం, గోకర్ణ, మురుడేశ్వర్, కొల్లూరు, శృంగేరి, హొరానాడు, ధర్మస్థల, కుకి సుబ్రహ్మణ్య, మైసూర్, శ్రీరంగపట్నం, మేల్కోటేలను సందర్శించడానికి 9 రోజుల పాటు యాత్ర కొనసాగుతుందని వారు పేర్కొన్నారు.

ఆయిల్ ట్యాంకర్

పేలి 94 మంది దుర్మరణం

ప్రజా గొంతుక డెస్క్ నైజీరియాలో ఘోర ప్రమాదంజరిగింది. ఆయిల్ ట్యాంకర్ పేలిన ఘటనలో 94 మంది దుర్మరణం చెందారు. జిగావా రాష్ట్రంలో స్థానిక కాలమానం ప్రకారం అర్ధరాత్రి ఈ దుర్ఘటన చోటు చేసుకుందని పోలీస్ ప్రతినిధి లావన్ ఆడమ్ పేర్కొన్నారు.ఆయిల్ ట్యాంకర్ పేలిన ఘటనలో 94 మంది దుర్మరణం చెందారు. జిగావా రాష్ట్రంలో స్థానిక కాలమానం ప్రకారం అర్ధరాత్రి ఈ దుర్ఘటన చోటు చేసుకుందని పోలీస్ ప్రతినిధి లావన్ ఆడమ్ పేర్కొన్నారు. హైవేపై ట్యాంకర్ వెళున్న సమయంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బోల్తాపడిందని పేర్కొన్నారు. వాహనం బోల్తాపడ్డ ట్యాంకర్ నుంచి ఇంధనం తీసుకువెళ్లేందుకు స్థానికులు పెద్ద ఎత్తున రావడంతో పేలుడు సంభవించిందని పేర్కొన్నారు. గత ఆదివారం నైజీరియాలో ఆయిల్ ట్యాంకర్ పేలడంతో 48 మంది మృతి చెందినట్లు ఆ దేశ ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఏజెన్సీ పేర్కొంది. వాస్తవానికి నైజీరియాలో సరుకు రవాణాకు రైల్వే వ్యవస్థ లేవు. రహదారులపై ప్రమాదాలు సర్వసాధారణంగా మారాయి. నైజీరియాలోని ఫెడరల్ రోడ్ సేఫ్టీ కార్ప్స్ ప్రకారం.. 2020లో మాత్రమే 1,531 గ్యాసోలిన్ ట్యాంకర్ ప్రమాదాలు జరిగాయి. ఫలితంగా 535 మంది ప్రాణాలు కోల్పోగా.. 1,142 మంది గాయపడ్డారు.

రీల్స్ కోసం ప్రాణం పోయింది

ప్రజా గొంతుక డెస్క్ ప్రస్తుత సమాజంలో రీల్స్ ట్రెండ్ నడుస్తోంది. ప్రతి ఒక్కరి వద్దా స్మార్ట్ ఫోన్లు ఉండటంతో.. రాత్రికి రాత్రే స్టార్స్ అయిపోవాలని చూస్తున్నారు. ఇందుకోసం సోషల్ మీడియాను విచ్చల విడిగా వాడేసుకుంటున్నారు. ఎక్కడున్నాం.. ఏం చేస్తున్నాం..? అవేవీ పట్టించుకోకుండా ప్రాణాలకు తెగించి ప్రమాదకర స్టంట్స్ చేస్తున్నారు.తాజాగా కంటెంట్ క్రియేట్ చేసి సోషల్ మీడియాలో లైక్స్, షేర్స్ కోసం బ్రిటన్ కు చెందిన ఇన్ఫ్లుయెన్సర్ సాహసోపేత స్టంట్ చేశాడు. స్పెయిన్లోని అత్యంత ఎత్తైన వంతెనను ప్రయత్నించి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఆదివారం చోటు చేసుకోగా.. ఇప్పుడు ఆలస్యంగా బయటపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్రిటన్ కు చెందిన సదరు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ (26) స్పెయిన్లోని అత్యంత పొడవైన తలావెరా డి లా రీనాలోని కాస్టిల్లా-లా కేబుల్ బ్రిడ్జ్ ఎక్కేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో పట్టుకోల్పోయి కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. అతడి పూర్తి వివరాలు మాత్రం అధికారులు వెల్లడించలేదు.కాగా, ఈ వంతెన ఎక్కడంపై నిషేధం ఉందని స్థానిక అధికారులు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వంతెనపైకి పర్యాటకుల్ని అనుమతించడం లేదని స్పష్టం చేశారు. అయితే, కొందరు ఈ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ.. థ్రిల్ కోరుకునే పర్యాటకులు సోషల్ మీడియా కంటెంట్ కోసం తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారన్నారు. ఫలితంగా ఇలాంటి విషాదకరమైన సంఘటనలు జరుగుతున్నాయన్నారు.

బిల్డర్లను బెదిరించేందుకే హైడ్రా..

హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ పడిపోయింది

ప్రజా గొంతుక డెస్క్ హైడ్రాను అడ్డు పెట్టుకుని బిల్డర్లు,వ్యాపారవేత్తల నుంచి రేవంత్ సర్కార్ వసూళ్లకు పాల్పడుతోందన్నారు బీఆర్ఏ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అలాగే, సీఎం రేవంత్ కాంగ్రెస్ ముఖ్యమంత్రినా? లేక బీజేపీలో ఉన్నారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ దిక్కుమాలిన పాలన వలన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయింది అంటూ ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణభవన్లో ఎమ్మెల్సీలతో కేటీఆర్ జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు, సమావేశమయ్యారు. అనంతరం తెలంగాణభవన్లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..'బిల్డర్లను బెదిరించేందుకే హైడ్రాను తీసుకువచ్చారు. వసూళ్ల కోసమే రేవంత్ సర్కార్ హైడ్రాను తీసుకొచ్చింది. హైడ్రా పేరుతో వసూలు జరుగుతున్నాయని ఎంఐఎం వాళ్ళు కాంగ్రెస్ నేతలను కొట్టారు. అఖిలపక్షం సమావేశం కాదు.. మూసీ పరివాహక ప్రాంతంలో ప్రజలతో మీటింగ్ పెట్టాలి. పార్టీల అభిప్రాయాలు కాదు.. ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలి. మూసీ సుందరీకరణ వెనుక భారీ కుంభకోణం ఉంది.అక్రమ నిర్మాణమైతే.. నా ఫాంహౌస్ను కూల్చేయండి. పేదల కడుపు కొట్టకుండా మూసీ సుందరీకరణ చేసుకోవచ్చు. మూసీకి పురిట్లోనే గండి కొట్టి.. హైదరాబాద్ వచ్చి సుందరీకరణ అంటున్నారు. దామగుండం నేవీ రాడార్ స్టేషన్ను అమెరికా, యూకే లాంటి దేశాలు వాడటం లేదు. పర్యావరణ ప్రేమికుల సూచన మేరకు కేబీఆర్ పార్క్ చుట్టూ పై ఓవర్స్ ఆలోచనను విరమించుకున్నాం.సీఎం రేవంత్ కాంగ్రెస్ ముఖ్యమంత్రినా? లేక బీజేపీలో ఉన్నారా?. ఉన్నట్టుండి రేవంత్కు దేశరక్షణ గుర్తొచ్చింది. గతంలో ఆర్మీలో ఏమైనా రేవంత్ పనిచేశాడా?.మూసి నది పరివాహక ప్రజలకు 50 ఏండ్ల కిందట ప్రభుత్వమేపట్టాలిచ్చి రిజిస్ట్రేషన్లు చేసి ఇచ్చింది. వారి చేత నల్లా బిల్లు, కరెంట్బిల్లు కట్టించుకుంది. మూసీ సుందీరకరణ, హైడ్రా ఏదైనాకావొచ్చు.. ఏదైనా సరే.. నిర్దిష్టమైన ఆలోచన, పద్ధతి, ప్రణాళికలేదు. మూసీ పేరిట జరుగుతున్న దోపిడీ ఏదైతే ఉందో దాన్నివివరంగా ప్రజల్లోకి తీసుకెళ్తాం. దిక్కుమాలిన పాలన వలనహైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయింది. సీఎం దివాలాకోరుమాటల వలనే అప్పు పుట్టడం లేదని మంత్రి తుమ్మలగుర్తుంచుకోవాలి. రేవంత్ రెడ్డి పంపే బుల్డోజర్లకు బీఆర్ఎస్ఎమ్మెల్యేలు అడ్డంగా ఉంటారు. కాంగ్రెస్ హయాంలోనేఅనుమతిలిచ్చి.. ఇప్పుడు కూల్చుతున్నారని డిప్యూటీ సీఎంకుతెలియదా?. మోదీని చూస్తే.. రేవంత్ రెడ్డికి హడల్. సంక్షేమపథకాలకు లేని నిధులు హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలకుడబ్బులు ఎక్కడివి?' అంటూ ప్రశ్నించారు.

బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దివాలా



ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీసిందని అన్నారు పీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్గౌడ్. బుధవారం హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ ఉల్లంగిస్తే చర్యలు తప్పవు. ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదు. పార్టీ లైన్లో పని చేయాల్సిందేనని ఆదేశించారు.రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీసింది. కానీ కాంగ్రెస్ అలా కాదు.. అధికారంలోకి వచ్చాక 10 నెలల కాలంలో అనేక అద్భుతమైన పనులు చేసింది.. అటు రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టింది. ఇచ్చిన హామీలను నెరవేర్చింది.గ్రేటర్ ఎన్నికల్లో ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి మరింత విస్తారంగా తీసుకెళ్లాలి. రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించాలి. మనం గట్టిగా పనిచేస్తేనే ప్రజల్లోకి వెళ్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చరిత్ర సృష్టించింది. ప్రభుత్వం చేస్తున్న పనులను నాయకులు లోతుగా అధ్యయనం చేయాలి.. అర్థం చేసుకోవాలి. ప్రజల్లో మంచి స్పందన ఉంది.ప్రతి పక్ష బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు కలిసి పోయాయి.. రెండు పార్టీ లు కలిసి కాంగ్రెస్ను దెబ్బతీయాలని చూస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీ కుట్రల్ని మనం తిప్పికొట్టారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున గ్రేటర్ లో విజయం సాధిస్తేనే మనకు అన్ని రకాలుగా అనుకూలంగా ఉంటుంది.

రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి తుమ్మల.

ప్రజా గొంతుక డెస్క్ త్వరలో రైతు భరోసా కింద ఎకరాకు రూ.7500 చొప్పున అందించబోతున్నట్లు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వెల్లడించారు. నల్లగొండలోని ఎస్ఎల్బీసీ బత్తాయి మార్కెట్లో ఐకేపీ, పత్తి కొనుగోలు కేంద్రాలను మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు ప్రారంభించారు.త్వరలో రైతు భరోసా కింద ఎకరాకు రూ.7500 చొప్పున అందించబోతున్నట్లు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వెల్లడించారు.నల్లగొండలోని ఎస్ఎల్బీసీ బత్తాయి మార్కెట్లో ఐకేపీ, పత్తి కొనుగోలు కేంద్రాలను మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు ప్రారంభించా ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. రైతాంగానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఏడాది నుండే పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు.త్వరలో ఎకరానికి రూ.7500 చొప్పున రైతు భరోసా ఇస్తామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం విస్మరించిన పంటల బీమా పథకాన్ని, ఈ ఏడాది నుండే అమలు చేస్తామని చెప్పారు. ఈ నెలాఖరు వరకు 2లక్షల లోపు రుణం ఉన్నా నాలుగు లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పారు. వచ్చే నెల నుంచి 2లక్షల పైగా రుణం ఉన్న వారికి దశల వారీగా రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. ఈ ఏడాదే రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని తెలిపారు. వరి, పత్తి రైతులకు ఇబ్బంది కలుగకుండా మద్దతు ధర మేరకు కొనుగోలు జరిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని తెలిపారు.తేమ పేరుతో రైతులను అధికారులు ఇబ్బందులు పెట్టవద్దని, రైతులు కూడా తేమ శాతం మేరకు ధాన్యం, పత్తి దిగుబడులు ఉండేలా చూసుకుని మార్కెట్కు తీసుకురావాలని ఆయన సూచించారు. తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని చెప్పారు. ఐదేళ్లలో 9 లక్షల ఎకరాల్లో ఫామ్ ఆయిల్ సాగు లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.

తీహార్ జైల్లో

చంపేందుకు బీజేపీ కుట్ర

ప్రజా గొంతుక డెస్క్ తీహార్ జైల్లో తనను చంపేందుకు బీజేపీ కుట్ర చేసిందని మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజ్రీవాల్ ఆరోపణలు చేశారు. పార్టీ ప్రజా ప్రచార కార్యక్రమంలో భాగంగా జరిగిన ర్యాలీలో కేజ్రీవాల్ ప్రసంగించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తీహార్ జైల్లో ఉన్నప్పుడు తనకు ఇన్సులిన్ ఇచ్చేందుకు నిరాకరించారని.. సకాలంలో ఇంజెక్షన్ తీసుకోకపోతే చనిపోయే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేరకు తీహార్ జైల్లో చంపేందుకు బీజేపీ కుట్ర చేసిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వస్తే.. ఉచిత విద్యుత్ పథకం ఎత్తేస్తారన్నారు. పదేళ్లుగా ఢిల్లీ అభివృద్ధి పనులను బీజేపీ నిలిపివేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు.ఇక తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, ఢిల్లీలో ప్రజల కోసం పనిచేస్తున్నందున తనను జైలుకు పంపారని తెలిపారు. తాను బెయిల్పై బయటకు వచ్చిన తర్వాత పగిలిన రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీలు శుభ్రం చేయడం, నీటి సరఫరా నిరాంతరాయంగా ఆప్ ప్రభుత్వం కొనసాగిస్తుందని చెప్పారు.ఇక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడానికి గల కారణాలను వివరిస్తూ ఢిల్లీ ఓటర్లకు కేజ్రీవాల్ లేఖ రాశారు. ఈ లేఖను ఆప్ కార్యకర్తలు అక్టోబర్ 29 వరకు 70 నియోజకవర్గాల్లోని ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తారు. వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆప్ ప్రభుత్వం స్పీడ్ పెంచింది. మరోసారి అధికారం కోసం ప్రణాళికలు రచిచూస్తోంది.

తెలంగాణలో రైల్వే లైన్ల అభివృద్ధి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

తెలంగాణలో రైల్వే లైన్ల అభివృద్ధిపై రైల్వేశాఖ ఫోకస్ పెట్టింది. పలు కొత్త ట్రైన్ మార్గాలను ప్రతిపాదించారు. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం ఉన్న మూడు స్టేషన్లతో పాటుగా చర్లపల్లి రైల్వే టెర్మినల్ కూడా అందుబాటులోకి వస్తుంది. ఇక రాష్ట్రంలో మరో కొత్త రైల్వే జంక్షన్ కూడా అందుబాటులోకి రానుంది. ఏపీలోని గుంటూరు-నడికుడి మార్గంలో నల్గొండ జిల్లా సరిహద్దులో విష్ణుపురం రైల్వేస్టేషన్ ఉన్న సంగతి తెలిసిందే. ఈ స్టేషన్‌ను రైల్వే జంక్షన్‌గా మార్చాలని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు నిర్ణయించారు.దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 20 వేల మెగావాట్ల సామర్థ్యంతో తెలంగాణలోనే అతిపెద్ద థర్మల్ ప్లాంటును నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి సమీపంలోనే ఈ విష్ణుపురం రైల్వే స్టేషన్ ఉంది. యాదాద్రి థర్మల్ ప్లాంటుకు ప్రతిరోజూ 21 రైల్వే వ్యాగన్లలో కరీంనగర్ రామగుండం నుంచి బొగ్గు ట్రాన్స్‌పోర్టు చేయాల్సి ఉంటుంది. జాన్‌పహాడ్ మార్గంలో ప్రస్తుతం ఉన్న ట్రైన్ లైనుకు అదనంగా మరోలైను నిర్మిస్తున్నారు. వీటన్నింటిన దృష్టిలో ఉంచుకొని విష్ణుపురం స్టేషన్‌ను జంక్షన్ చేయాలని అధికారులు ప్రతిపాదించారు. సాధారణంగా మూడు ట్రైన్ మార్గాలు కలిసే స్టేషన్‌ను జంక్షన్‌గా మార్చేందుకు వీలుంటుంది.గుంటూరు-బీబీనగర్ రైల్వే లైను ప్రస్తుతం ఒకే మార్గంగా ఉంది. దీన్ని తాజాగా రెండు వరసలుగా విస్తరిస్తున్నారు. మిర్యాలగూడ -గుంతకల్లు రైల్వే లైను సైతం త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఈ ట్రైన్లు అందుబాటులోకి వస్తే విష్ణుపురం రైల్వే స్టేషన్‌లో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. ఇక గుంటూరు, జాన్‌పహాడ్ లైను, వీర్లపాలెం థర్మల్ ప్లాంటు ట్రైన్ మార్గాలు సైతం ఇక్కడ కలుస్తున్నాయి.

పారిశ్రామిక రంగంలో యువతి యువకులు లక్ష్యంగా చేసుకోవాలి

పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపల్ యస్ మల్లికార్జున్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: అక్టోబర్16: హాలియా

తెలంగాణ ప్రభుత్వం
ఉపాధి కల్పన మరియు శిక్షణ శాఖ.
ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణసంస్థ (ITI)- అనుముల.

ప్రస్తుత పారిశ్రామిక రంగానికి తగ్గిన నైపుణ్యం కలిగిన యువతీ యువకులను తయారుచేయుట లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రస్తుత పారిశ్రామిక రంగానికి తగ్గిన నైపుణ్యం కలిగిన యువతీ యువకులను తయారుచేయుట లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి మరియు దేశ పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు అందించే లక్ష్యంగా టాటా టెక్నాలజీ లిమిటెడ్ సహకారంతో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలు ఆరు కొత్త అధునాతన కోర్సులను అందుబాటులోకి తెచ్చింది దీనికి సంబంధించిన అడ్మిషన్ అనుముల ఐటిఐ నందు జరుగుతుంది చివరి తేదీ 19 అక్టోబర్ 2024 ఈ విషయాన్ని పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ యస్ మల్లికార్జున్ తెలియజేశారు అభివృద్ధికి మరియు దేశ పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు అందించే లక్ష్యంగా టాటా టెక్నాలజీ లిమిటెడ్ సహకారంతో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలు ఆరు కొత్త అధునాతన కోర్సులను అందుబాటులోకి తెచ్చింది1)మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్

2)ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్

3)ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్సు టూల్

4)బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ మెకానికల్

5)అడ్వాన్సుడ్ సిఎంసి మిషన్ టెక్నీషియన్

6)మెకానికల్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులు కలవు దీనికి సంబంధించిన అడ్మిషన్ అనుముల ఐటిఐ నందు జరుగుతుంది చివరి తేదీ 19 అక్టోబర్ 2024 ఈ విషయాన్ని పారిశ్రామిక శిక్షణా ప్రిన్సిపల్ యస్ మల్లికార్జున్ తెలియజేశారు

భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల మున్సిపాలిటీలో పోలింగ్ బూత్ నెంబర్ 30, 31, 34, 35, 36,37, 38 లలో ఇంటింటికి తిరుగుతూ భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఓటర్లను చైతన్య పరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించిందని, ఉన్న హామీలే అమలు చేయలేక ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టడానికి ఇందిరమ్మ కమిటీలు గ్రామాలలో వేస్తున్నారని, ఈ కమిటీలతో ఒరిగేది ఏమీ లేదని, గతంలోనే మోసపోయి ఓటు వేసి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే రైతుబంధు లేదు, మహిళలకు 2500 లేవు, 4000 వృద్ధాప్య పింఛన్లు పెంచలేదు, ఇప్పుడిక స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ కమిటీలతోనే మరోసారి ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడని, ప్రజలు దీన్ని నమ్మవద్దని, భారత దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో సుస్థిర ప్రభుత్వం ఉన్నదని, మోడీ సారథ్యంలోని భారతీయ జనతా పార్టీలో అనేకమంది సభ్యులుగా చేరాలని ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, పోలోజు శ్రీధర్ బాబు, గుజ్జుల సురేందర్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి, ఆలే చిరంజీవి ముత్యాల భూపాల్ రెడ్డి, ఉబ్బు బిక్షపతి, కడారి ఐలయ్య, కానుగు శేఖర్, కంచర్ల వెంకట్ రెడ్డి, గజం ఆనంద్, ఇటికాల దామోదర్ రెడ్డి, బత్తుల రాజశేఖర్, గోశిక నరహరి, బడుగు ధనుంజయ, బాతరాజు శంకర్ తదితరులు పాల్గొనడం జరిగినది.

పంతులమ్మగా గృహిణి...!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
భద్రాచలంకు చెందిన మహిళకు జాబ్
డీఎస్సీలో ప్రతిభ చాటిన నాగమణి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఓగృహిణి పంతులమ్మగా మారింది. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని రుజువు చేసింది. డీఎస్సీ పరీక్ష ఫలితాల్లో ఏకంగా జిల్లా 17వ ర్యాంకునే కైవసం చేసుకుంది. అద్వితీయమైన ప్రతిభతో భద్రాచలంకు చెందిన ఈ మహిళ రికార్డ్ స్థాయిలో మార్కులు పొందింది. ఇంకేముంది ఓ ఇంటి గృహిణి పంతులమ్మగా రంగ ప్రవేశం చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.భద్రాచలం పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదాన సమీపంలో నివాసం ఉంటున్న జెట్టి నాగమణి ఈ ఏడాది నిర్వహించిన డీఎస్సీ ఉపాధ్యాయ ఎంపిక పరీక్ష ఫలితాల్లో తనదైన శైలిలో రాణించి టీచర్ ఉద్యోగానికి ఎంపికైంది. డీఎస్సీ 2024 డిస్టిక్ 17వ ర్యాంకును కైవసం చేసుకోవడం గమనార్హం. మంగళవారం నిర్వహించిన కౌన్సిలింగ్ లో. దుమ్ముగూడెం మండలం శ్రీనగర్ కాలనీ ఎంపీపీఎస్ పాఠశాలలో ఎస్జీటీ టీచర్ గా పోస్టింగ్ వచ్చింది.చర్ల మండలం గుంపెనగుడం గ్రామానికి చెందిన నాగమణికి చిన్నప్పుడే వివాహం కావడంతో భద్రాచలంలో స్థిర నివాసం ఉంది. తన కుమారుడు సి డాట్ లో సైంటిస్టుగా పనిచేస్తుండగా, కుమార్తె ఉన్నత ఉద్యోగాల కోసం శిక్షణ పొందుతోంది తన భర్త సహాయంతో. వివాహం జరిగిన తర్వాత కూడా విద్యను కంటిన్యూ చేశానని ఈ సందర్భంగా నాగమణి పేర్కొంది. 2012, 2017 డిఎస్సి లో కొద్ది మార్కుల తేడాతో ఉద్యోగాన్ని కోల్పోయానని ఈసారి ప్రణాళిక బద్ధంగా చదివి సాధించానని ఆనందోత్సవాల మధ్య వెల్లడించింది. గృహిణి పంతులమ్మగా మారటంపై నాగమణిని పలువురు ప్రశంసిస్తున్నారు.

ఎంబిబిఎస్ ఫ్రీ సీట్ సాధించిన ముదిరాజ్ బిడ్డ మేఘనను అభినందించిన సంఘం నేతలు

ప్రజా గొంతుక /షాద్ నగర్

ఆల్ ది బెస్ట్ మేఘన! షాద్ నగర్ ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు మంగ వెంకటేష్, అందే పైలయ్య, షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు శ్రీధర్ వర్మ, అందే జంగరాజు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య తదితరులు పేద విద్యార్థిని మేఘనను అభినందించారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన భైరమోని రమేష్ మరియు మంజుల దంపతుల కుమార్తె అయిన మేఘన ఎంబిబిఎస్ సీటు సాధించడం చాలా గొప్ప విషయమని అందే బాబయ్య చెప్పారు. ఈ సందర్భంగా, మేఘనను సన్మానించి శాలువా వేసి స్వీట్స్ తినిపించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నేతలు మంగ వెంకటేష్, అందే పైలయ్య, శ్రీధర్ వర్మ, అందే జంగరాజు, సంద శ్రీను, కార్మొండ అంజి, కొండే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.

అందజేసిన శివంపేట మండల పిఎసిఎస్
చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 16:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, దంతాన్ పల్లి గ్రామానికి చెందిన గేడి జ్యోతి నాలుగు రోజుల క్రితం పాముకాటు వేయడంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగం, గొల్ల నాగేందర్, గజేంద్రుల నర్సింలు, దుర్గం ఆంజనేయులు, కంచన్ పల్లి నర్సింలు, శివశంకర్, గొల్ల గణేష్, యాదగిరి, సిద్ది రాములు, కుల్ల పెంటయ్య మరియు దంతాన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

సెల్ ఫోన్ కు బానిస అవుతున్న యువత?

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: అక్టోబర్ 16: నల్గొండ జిల్లా

నేటి సాంకేతిక యుగంలో చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకూ సెల్ ఫోన్ వలయంలో చిక్కుకుపోయారు. డబ్బు లావాదేవీలతో సహా వినోదానికి,కాలక్షేపానికి ఇలా అన్ని అంశాలతో సెల్ ఫోన్ ముడి పడిపోయింది.. ఫోన్ అందరినీ కట్టుబానిసలుగా మార్చుకుంది. ఉదయం నుంచి రాత్రి నిద్రపోయే వరకూ తనపై ఆధారపడేలా మలుచు కుంది. యువతీయు వకులు, విద్యార్థులైతే అరచేతిలో స్మార్ట్‌ఫోన్లను పెట్టుకొని పొద్దస్తమానం వాటితోనే కాలక్షేపం చేస్తున్నారు. గంటల కొద్దీ చాటింగ్ చేస్తూ సమయాన్ని వృథా చేస్తున్నారు. సోషల్ మీడియాకు బానిసలైపోతున్నారు.ప్రత్యక్ష ఫ్రెండ్స్ కంటే ఆన్ లైన్ మిత్రులే ఎక్కువగా ఉంటున్నారు. మానవ సంబంధాలు తక్కువై కేవలం హాయ్..బాయ్ పలకరింపులతోనే సరిపెడుతున్నారు. అతిగా ఫోన్ వాడడం, మాట్లాడడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కంటి చూపు మందగించడమే కాకుండా జ్ఞాపక శక్తి మందగిస్తున్నది ఇక చిన్న పిల్లల్లో సృజనా త్మకత తగ్గిపోతున్నది. రోజులో ఫోన్ ఎంత తక్కువ వాడితే అంత మంచిదని, 8 ఏళ్ల లోపు పిల్లలకు ఫోన్లు ఇవ్వకపోవడం బెటర్ అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు..

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద...

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి : షేక్ షాకీర్: అక్టోబర్16:నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ 4 గేట్లు ఎత్తివేత..4 గేట్లు ఐదు అడుగుల మేర పైకి ఎత్తి 32,400 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్న అధికారులు...ఇన్ ఫ్లో : 76,555 క్యూసెక్కులు.ఔట్ ఫ్లో : 76,555 క్యూసెక్కులు.ప్రస్తుత నీటి మట్టం : 590.00 అడుగులు... పూర్తి స్థాయి నీటి మట్టం : 590.00 అడుగులు.ప్రస్తుతం ప్రాజెక్టు లో నీటి నిల్వ : 312.0450 టీఎంసీలు... ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం : 312.0450...

గోపరాజుపల్లి సిపిఎం కార్యదర్శిగా

ఏనుగుల.నరసింహా వలిగొండ అక్టోబర్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి

కా॥ఏనుగుల నర్సింహా
శాఖ కార్యదర్శి

వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా ఏనుగుల నరసింహను మండల కార్యదర్శి సిరిపంగి స్వామి మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు మంగళవారం రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శిగా.సల్లిగంజి రాజయ్యను. ఎన్నుకున్నారు..ఈ కార్యక్రమంలో గాజుల మల్లేశం. గాజుల వెంకటేశం రుద్రపల్లి లింగయ్య. నరసయ్య. మురళి తదితరులు పాల్గొన్నారు

పేర్వాల చంద్ర రెడ్డి మృతి బాధాకరం

మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :

డిండి మండలం వావిల్ కోల్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పేర్వాల చంద్ర రెడ్డి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం వావిల్ కోల్ గ్రామంలో చంద్ర రెడ్డి మృత దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరమశించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.చంద్ర రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట వెంకటేశ్వరరావు, టీవీఎన్ రెడ్డి, శ్రీనివాస్ రావు, పేర్వాల జాంగా రెడ్డి,మల్లయ్య,భగవంతురావు, తిరుపతయ్య,సతి రెడ్డి,తదితరులు ఉన్నారు.

మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మల్లిఖార్జున స్వామి దేవాలయ ఆవరణలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం దేవాలయ సిబ్బందికి ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించిన.కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి. శిబిరాన్ని ఓదెల కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు మూల ప్రేమ్‌సాగర్‌రెడ్డి మరియు సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి లు ప్రారంభించారు. ఈ శిభిరంలో 150 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆసుపత్రి డాక్టర్ దీక్షిత్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ,ఆలయసిబ్బందికి, స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించి. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని ఉచితంగా అందించినందుకు కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు వీరభద్రయ్య ఆసుపత్రి సిబ్బంది బి. హారీష్, శ్రీనివాస్ ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం ఎమ్మెల్యే ని కలిసిన ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ని భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చల్ల గుళ్ళ నాగేశ్వరరావు.కేఎస్ ఎల్వి ప్రసాద్.డి కృష్ణమూర్తి,సుబ్బయ్య చౌదరి, రాజబాబు,శివప్రసాద్,ఐలయ్య,రాజు తదితరులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి పెన్షనర్స్ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ మెమోరాండం సమర్పించారు,డాక్టర్ తెల్లం వెంకట్రావుగారు మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి మీకు తప్పనిసరిగా స్థలాన్ని కేటాయిస్తానని భవన నిర్మాణానికి కూడా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి,కొండిశెట్టి కృష్ణమూర్తి,వెంకటరెడ్డి,ఎండి నవాబ్, రత్నం రమాకాంత్.తిరుపతిరావు. రమేష్ గౌడ్ బొంబోతుల రాజీవ్,తదితర నాయకులు పాల్గొన్నారు,

మధిర సిఐ ,డి మధు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన యాక్టివ్ ప్రెస్ క్లబ్ సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి//మంద అశోక్

UNIFORM SERVICE DELIVERY
One State - One Service - One Experience
For All Citizens At All Times
KHAMMAM POLICE COMMISSIO
POLICE
2024 10 16 13:16

ఈరోజు మధిర సీఐ, డీ మధు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్రుపాలెం మండల యాక్టివ్ ప్రెస్ క్లబ్ సభ్యులు, ఈ యొక్క కార్యక్రమంలో యాక్టివ్ ప్రెస్ క్లబ్ ఎరుపాలెం మండల అధ్యక్షులు మేకల రమేష్ ,అక్షర విజేత విలేకరి వేల్పుల మొహంత్ బాబు, నేటి వెలుగు విలేఖరి, బొబ్బిళ్ళ పాటి క్రిస్టోఫర్ పాల్గొన్నారు ,ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ, మీడియా అనేది సమాజానికి నాలుగవ పిల్లర్ అని, తప్పకుండా ప్రజల కోసం పోరాడుతామని, ప్రజా సమస్యలపై పోరాడుతామని ,ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటామని, ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా అక్కడ మేము ఉండి ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరిగే విధంగా కార్యచరణ చేపడతామని ,ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు విలేకరులు, పాల్గొన్నారు.

22 గంటల పిడిఎస్ బియ్యం స్వాధీనం వారిపై కేసు నమోదు చేసిన ఎస్ఐ

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు నెక్కొండ పోలీసులు సంయుక్తంగా, నిర్వహించిన సమాచారం మేరకు అక్రమంగా పిడిఎస్ బియ్యం రవాణా చేస్తున్నారన్న పక్క సమాచారం మేరకు, అప్పలరావుపేట గ్రామంలోని ,గోనే ఆనందం, రైస్ మిల్లు దగ్గరకు వెళ్లగా రామన్నకుంట తండాకు చెందిన కొంతమంది వ్యక్తులు అక్రమంగా పిడిఎస్ బియ్యం వారి టీవీఎస్ ఎక్సెల్ బండ్లపై మిల్లుకు రవాణా చేస్తుండగా వారిని పట్టుకుని వారి వద్ద నుండి 22 క్వింటాళ్ల బియ్యం 8 టీవీ ఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ ల ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు 1 గోనే ఆనందం, 2 గుగులోతు రవి, 3 బానోతు నెహ్రూ, 4, బానోతు విజయ్, 5 బానోతు తిరుపతి, 6 బానోతు సురేష్, 7 గుగులో గణేష్, 8 గుగులోతు శ్రీను, 9 గుగులోతు వెంకన్న వీరంతా రామన్నకుంట తండాకు చెందిన వారుగా గుర్తించారు పట్టుబడిన పిడిఎస్ బియ్యం విలువ సుమారు 52,000 వేలు ఉంటుందని తెలిపారు కట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు

నూతన గృహప్రవేశ

కార్యక్రమంలో కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం విశ్వకర్మ-విశ్వబ్రహ్మ మండల్ అధ్యక్షులు బాల బ్రహ్మ చారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో 130డివిజన్ అధ్యక్షులు ఎస్ శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజు చారి తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట్ ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావుకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన

మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, సిద్ధిపేట్ ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావుకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా, నవీన్ కుమార్ రెడ్డి హరీష్ రావుకు అందమైన భవిష్యత్తు మరియు ఆయురారోగ్యాలతో సుదీర్ఘమైన జీవితం కలగాలని ఆకాంక్షించారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా

ఉపాధ్యక్షులు గా బొబ్బిళ్ల శ్రీరాములు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు బొబ్బిళ్ల శ్రీరాములు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా మియామకం అయినారు. బొబ్బిలి శ్రీరాములు మాట్లాడుతూ నన్ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు ఈ సందర్భంగా శ్రీరాములు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యమకారులకు రావాల్సినటువంటి హక్కుల కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు .నిజమైన ప్రతి ఉద్యమకారులకు న్యాయం జరిగేటట్లు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు .నన్ను నియామకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దలందరికి తెలంగాణ ఉద్యమాలు వందనాలు తెలియజేశారు.

ఘనంగా మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

పేదలకు అన్నదానం చేసిన పొనగంటి మల్లయ్య జమ్మికుంట మాజీ సర్పంచ్, కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్మదినానికి పురస్కరించుకొని ఆయన అనుచరులు జమ్మికుంట పట్టణంలోని బొమ్మల గుడి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తూ అనేక పదవులను ఆరాధించిన పొనగంటి మల్లయ్య మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మల్లయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు బోగోని వీరన్న, దిండి రాము, పొనగంటి సారంగం, కాంగ్రెస్ నాయకులు, పొనగంటి సురేష్ (జెమిని) దేశిని సదానందం, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

తల్లీకూతుళ్లకు ఒకేసారి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన స్ఫూర్తిదాయక కథ

ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో

మంచి స్నేహితుల్లా గడిపిన తల్లీకూతుళ్లు, రౌతు పద్మ, అలేఖ్య పటేల్, ఒకే ఏడాది పోటీ పరీక్షలు రాసి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం ఒక విశేషం. తల్లి పద్మ, పెళ్లయిన 12 ఏళ్ల తర్వాత చదువు ప్రారంభించి లెక్చరర్ ఉద్యోగం సాధించిన ఘనతవహించగా, కూతురు అలేఖ్య చిన్న వయసులోనే చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉద్యోగం పొందింది.పద్మ విజయం: పెద్ద కుటుంబంలో చిన్న కోడలైన పద్మ, పెళ్లైన తరువాత 12 ఏళ్లు గడిచినా చదువు పట్ల ఆసక్తిని కోల్పోలేదు. భర్త రమేష్ ప్రోత్సాహంతో తిరిగి చదువు ప్రారంభించి, డిగ్రీ, బీఈడి, ఎంఈడీ, నెట్ అర్హతలను సాధించింది. ఎట్టకేలకు టీఎస్‌పీఎస్‌సీ ద్వారా రెసిడెన్షియల్ కాలేజీలో పీజీటీగా ఎంపికై, ఇప్పుడు సిరిసిల్ల జిల్లా చిన బోనాలలో పీజీటీగా సేవలందిస్తోంది.అలేఖ్య సాధించిన ఘనత: తన తల్లితో పోటీ పడి చదువుకున్న అలేఖ్య, టీఎస్‌పీఎస్‌సీ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. 21 ఏళ్ల వయసులోనే చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా (సీడీపీవో) నియమించబడింది. తన చిన్న వయసులోనే పెద్ద హోదాలో చేరడం గర్వకారణమని తెలిపిన అలేఖ్య, తన లక్ష్యం ఐఏఎస్ సాధించడం అని చెప్పింది.విజయాల వెనుక రమేష్ పాత్ర: పద్మ భర్త రమేష్ ఆమెను చదువులో ప్రోత్సహించడం వల్లే తల్లి కూతుళ్లిద్దరూ ఈ స్థాయికి చేరగలిగారని చెప్పుకుంటారు. అతని అండతోనే వీరిద్దరూ ప్రభుత్వ ఉద్యోగాలను సొంతం చేసుకున్నారని సంతోషంగా తెలియజేస్తారు.తల్లీ కూతుళ్లు తాము గడిపిన స్నేహం, చదువులో ప్రోత్సాహం, జీవితంలో గెలిచిన విజయాలు ఎంతోమంది కోసం స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.

వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేస్తున్న ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

TPDPMA
మాతృశ్రీ డిగ్రీ కళాశాల
శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని మాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రము అందజేశారు.మూడవ రోజు కొనసాగుతున్న నిరసన కార్యక్రమము చౌటుప్పల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ప్రైవేట్ డిగ్రీ కళాశాలలైన మాతృశ్రీ ,గాయత్రి, నలంద కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం కలిసి మూడవ రోజు కొనసాగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక గాంధీ పార్కు లో గల మహాత్మాగాంధీ విగ్రహానికివినతి పత్రము అందచేశారు . ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేయాలని నలంద డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ వి. రాజశేఖర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరముల నుండి కళాశాల బిల్డింగుల రెంటులు కరెంట్ బిల్లులు కట్టలేక అధ్యాపకులకు జీతాలు చెల్లించలేక నానా ఇబ్బందులకు గురవుతున్నారుప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగామొండి వైఖరి విధానానికి వ్యతిరేకంగా పట్టణంలోని అన్ని కళాశాలల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం కలిసి బంద్ ను పాటించారు.ప్రభుత్వం ఇప్పటికైనా సరైన నిర్ణయం తీసుకొని వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేయాలని..కళాశాలలు పున: ప్రారంభం అయ్యేలా చొరవ చూపాలని కోరారు. ఈ బంద్ లో మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి,గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు,నలంద డిగ్రీ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మంత్రి డాక్టర్ సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా నాయకులు గిరాగని శంబయ్య

ఆయిల్ ఫామ్ మొక్కలను సద్విని చేసుకోగలరు

ప్రజా గొంతుక న్యూస్ /గంగారం:

ములుగు అసెంబ్లీ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ %డ% గంగారం ఉమ్మడి మండలాల ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన నేతరులకు సబ్సిడీపై ఆయిల్పామ్ మొక్కలు డ్రిప్ అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకుంది భూమికి పట్టాలు లేకున్నా కూడా సాగులో ఉన్నటువంటి భూములకు ఆయిల్ ఫామ్ పెట్టుకునే గిరిజన నేతరులకు రైతులకు అవకాశం కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ %డ% గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క వారికి ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గిరగని శంబయ్య ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న రైతులందరూ ఈ అవకాశాన్ని సద్విని చేసుకోగలరని కోరారు

ఆత్మకూర్ సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ జర్నలిస్టుల యూనియన్

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

Dist:YADADRI BHONGIR
RACHAKONDA COMMISSIONERATE

ఆత్మకూర్ మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన సీఐ సోలోమన్. రాజు నీ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు . ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పాత్రికేయ మిత్రులు సహకరించాలని కోరారు . ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన జర్నలిస్టులు వారది గా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణయ్య, ఎ ఎస్సై సైదులు, పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో టిజేయు ఆత్మకూరు మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు, ఉపాధ్యక్షుడు షేక్ అజీజ్ ,గౌరవాధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్, కార్యదర్శి పొనగాని సతీష్, మహిళా కన్వీనర్ దంతూరి సుమలత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ఉపాధ్యక్షులుగా భీమగోని మల్లేష్

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లోని అంకిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు భీమగోని మల్లేష్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులుగా నియామకమైనారు. మల్లేష్ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ కోసం అనేక పోరాటాలలో అనేక ధర్నాలు పాల్గొని తనవంతు కృషిని చేయడం జరిగినది తెలంగాణ ఉద్యమంలో తన చురుకైన పాత్ర నిర్వహించి తన యొక్క సేవలను అందించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ఉపాధ్యక్షులుగా నన్ను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు నల్లగొండ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల కన్వీనర్ గట్టు సుధాకర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం హామీ ఇచ్చిన మాట మేరకు తప్పకుండా ఉద్యమకారుల హక్కులను నెరవేర్చి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి సరికారు

జాతీయ చేనేత ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ యువజన విభాగం సహాయ కార్యదర్శి దిద్ది మధు.

విద్యను వ్యాపారం చేసి కోట్లు సంపాదిస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

విద్యను వ్యాపారం చేసి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ అంగట్లో సరుకుల విద్యను అమ్ముతూ నిరుపేద కుటుంబాల పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా కార్పొరేట్ విద్య వ్యవస్థను పెంచి పోషిస్తూ నేడు నిరుద్యోగులకు ఉపాధ్యాయులకు అండగా ఉంటానని ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉండడం సిగ్గుచేటు. తన విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఏనాడు కూడా అండగా నిలబడలేని నరేందర్ రెడ్డి భవిష్యత్తులో ఉపాధ్యాయులకు, నిరుద్యోగులకు అండగా నిలుస్తారని ఎలా నమ్ముతున్నారు. ఏ ఒక్క నిరుపేద విద్యార్థికి ఉచిత విద్యను అందించలేని ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేద మధ్యతరగతి నిరుద్యోగులకు అండగా ఏ విధంగా ఉంటాడు. తన విద్యాసంస్థల్లోనే చదువుతున్న విద్యార్థులు ఎంతోమంది అమరులు అయిన విద్యార్థులకు వారి కుటుంబానికి గాని అండగా నిలబడలేని నరేందర్ రెడ్డి ఎప్పుడు కూడా నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు అండగా ఉన్నానని ఒక్క పత్రిక ప్రకటన కూడా లేని వ్యక్తి కనీసం సమాజం పట్ల ఏనాడు ఆలోచించని వ్యక్తి ధనార్జనే ధ్యేయంగా విద్యను వ్యాపారం చేసి అందని ద్రాక్షలా పేద విద్యార్థులకు ఒక యముడిలా మారిన ఆల్ఫోర్స్ కార్పొరేట్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డికి నిరుద్యోగులు, ఉపాధ్యాయులు మద్దతు తెలపవద్దని ప్రైవేట్ స్కూల్, కాలేజీ యాజమాన్యాలు కూడా వ్యతిరేకంగా పని చేయాలని పిలుపునివ్వటం జరిగింది. సమాజంలో కనీసం ఏనాడు కూడా ఒక స్వచ్ఛంద సంస్థల పేరుతో నిరుపేద కుటుంబాలకు గాని, నిరుపేద విద్యార్థులకి గాని, ఉపాధ్యాయులకు గాని, నిరుద్యోగ యువతకు గాని అండగా నిలవాలన్న ఆలోచన లేని కరప్టెడ్ కమర్షియల్ వ్యక్తి నరేందర్ రెడ్డి కావున పట్టభద్రులు ఉపాధ్యాయులు దయచేసి ఆలోచించాలని కోరడం జరుగుతుంది.

జర్నలిస్టు యూసూఫ్ పై పెట్టిన అక్రమ కేసు తొలగించి విడుదల చేయాలి.

టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు. సౌడమల్ల. యోహాన్, ఏబూసి. సంపత్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

జర్నలిస్టు ఎండి యూసుఫ్ పై చందుర్తి పోలీసులు పెట్టిన అక్రమ కేసును తొలగించి, జైల్లో వున్న అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల.యోహాన్, ఏబూసి. సంపత్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పోలీసులు ఇటీవల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన జర్నలిస్టు ఎండి యూసుఫ్ కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తప్పు చేయని జర్నలిస్టులపై ఇలా తప్పుడు కేసులు పెట్టడం తగదని, ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి జర్నలిస్టు యూసుఫ్ పై తప్పుడు కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులపై అక్రమ కేసులు ఉండవని భావించామని, కానీ అక్రమ కేసుల బనాయింపులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే యూసుఫ్ ను విడుదల చేసి అక్రమ కేసు తొలగించాలని లేనిపక్షంలో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

బీఆర్ఎస్ కార్యకర్త మద్దెల రవి మృతి దిగ్భ్రాంతి కలిగించింది.

హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

వీణవంక మండలం ఎలుబాక గ్రామములో నేడు మా కార్యకర్త మద్దెల రవి చనిపోవడం దుఃఖానికి గురి చేసిందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి రవి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రవి మృతి కుటుంబానికి తీరని నష్టం అని, రవి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ కష్ట సమయంలో మేము మీతో ఉన్నాము, అని ఆయన పేర్కొన్నారు. రవి బిఆర్ఎస్ పార్టీ సభ్యుడిగా ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తి అని, ఆయన దురదృష్టకరంగా మృతి చెందడం బాధాకరమని, ఆయన ఆత్మ శాంతి పొందాలని ఆశిస్తున్నామని కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

ఇంటింట బీజేపీ సభ్యత్వ నమోదు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించింది

జిల్లా మహిళ అధ్యక్షురాలు శిరీష

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు శిరీష,ఉపాధ్యక్షురాలు మాదవి,కార్యదర్శి సౌమ్య వెంకట్ రాంరెడ్డి,ఎఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జానకి రామ్ చౌహన్,మండల అధ్యక్షులు సూర్యకాంతం,శక్తి కేంద్రం ఇంచార్జి రాంచంద్రయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లను చైతన్య పరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించిందని అన్నారు.ఉన్న హామీలే అమలు చేయలేక ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టడానికి ఇందిరమ్మ కమిటీలు గ్రామాలలో వేస్తున్నారని హెద్దెవా చేశారు.ఈ కమిటీలతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని అన్నారు.గతంలోనే మోసపోయి ఓటు వేసి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే రైతుబంధు లేదు, మహిళలకు 2500 లేవు, 4000 వృద్ధాప్య పింఛన్లు పెంచలేదని పేర్కొన్నారు.ఇప్పుడిక స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ కమిటీలతోనే మరోసారి ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు.ప్రజలు ఇలాంటి మోసపురితమైన మాటలను నమ్మవద్దని సూచించారు.భారత దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో సుస్థిర ప్రభుత్వం ఉన్నదని మోడీ సారథ్యంలోని భారతీయ జనతా పార్టీలో అనేకమంది సభ్యులుగా చేరాలని ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదు చేయించడం జరిగిందని అన్నారు.

సకాలంలో రైస్ డెలివరీ ప్రక్రియ పూర్తి చేయాలి...

అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ప్రభుత్వం విధించిన గడువు లోగా సకాలంలో ఖరీఫ్ 2023-24 , రబీ 2023-24 సీజన్ లకు సంబంధించి పెండింగ రైస్ డెలివరీని తప్పని సరిగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మిల్లర్లను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో పెండింగ్ లో ఉన్న రైస్ డెలివరీపై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ 2023-24, రబీ సీజన్ 2023-24 కు సంబంధించి బాకీ ఉన్న రైస్ డెలివరీ నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు.జిల్లాలో ఉన్న రా రైస్ మిల్లులు వారికి కేటాయించిన ధాన్యాన్ని ప్రాసెస్ చేసి ప్రతి రోజు వాటి సామర్థ్యం మేరకు అత్యధిక ఏసికే లు డెలివరీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రైస్ డెలివరీ ఆలస్యం చేస్తున్న రైస్ మిల్లులను అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని, రైస్ మిల్లులు పూర్తి స్థాయిలో నడుస్తూ నిర్దేశించిన గడువు లోగా రైస్ డెలివరీ పూర్తి చేయాలని పేర్కొన్నారు.రైస్ డెలివరీ గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి రైస్ అప్పగించకపోతే మిల్లర్ల పై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే ఫీజులను విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు...

కళాశాలల బంద్ తో పేద విద్యార్థుల చదువులు నష్టం.

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

Study
SFI
Struggle
Student Federati
Dist Com ee
SFI

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి 8 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాని వారు డిమాండ్ చేసారు.ఈ ఫీజులను విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వెళ్ళెవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ,పేద విద్యార్థులు తమ అప్పులు చేసి మరి సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారు. ఒక్క ప్రక్కన విద్యార్థులు ఇబ్బందులు, మరోవైపు యాజమాన్యాలు అప్పులు తెచ్చి నడిపిస్తున్నామని ,జీతాలు చెల్లించలేమని కళాశాలల బంద్ కు పిలుపునిచ్చారు. దీనిని ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద విద్యార్థులు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో డిగ్రీ మరియు పి.జి. కళాశాలలు కంటే ప్రైవేట్ రంగంలో ఎక్కువ ఉన్నాయని వాటిలో ఎక్కువ మంది పేద విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ విద్యార్థులే నష్టపోతారని ,ఒక్క ప్రక్కన విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే విద్యార్థుల ఫీజులను గత ప్రభుత్వం వలె విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను ప్రైవేట్ రంగంలో మార్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు.తక్షణమే ప్రభుత్వం ఫీజులను విడుదల చేసి పేద విద్యార్థులందరికీ న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో అనేకమైన ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్మరియు నాయకులు గద్దల సిద్ధార్థ,అభిరామ్,అనిరుద్,సాగర్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

విజయదశమి కీ జమ్మి చెట్టును ప్రజలకు అందించిన వన ప్రేమికుడు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం విజయదశమి దసరా పండుగ రోజు ఆయుధ పూజకు ప్రజలకు జమ్మి చెట్టును అందించిన వన ప్రేమికుడు గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు జాతీయ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి గ్రామంలో జమ్మి చెట్టు లేక రజకుల సంఘం కుల పెద్దలు వట్టే వాగు చెరువు కట్టలు గుట్టలు తిరిగి జమ్మి రెమ్మ కొమ్మలు తెచ్చి నాటితే అయ్యగారు పూజలు చేసేవారని ఆ తరువాత ఆకులను ప్రజలందరూ స్వీకరించి భక్తిశ్రద్ధలతో జమ్మి ఆకులను తమ ఇంటికి తీసుకువెళ్లి దేవతల ఫోటోల వద్ద భక్తిశ్రద్ధలతో ఉంచేవారని తెలిపారు కానీ ఆ దృశ్యాలు చూసి నా మనసుకు బాధ కలిగి జమ్మి చెట్టు అందుబాటులో ఉండాలని నాడు జమ్మి మొక్క నాటానని నేడు జమ్మి చెట్టు ప్రజలకు పూజ కొరకు అందిస్తున్నందుకు నాకు సంతోషంగా ఉందని తెలిపారు ఇంకా భావితరాలకు ఉపయోగపడడం కోసం వట వృక్షంగా మారే వరకు కాపాడుకుంటానని జమ్మి చెట్టు తర తరాలు ప్రజలందరికీ నా పేరు గుర్తుంటుందని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు

నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అంగన్ వాడి మరమ్మత్తు పనులలో వేగం పెంచాలి

సబ్ సెంటర్ల టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

SRI KOYA SREE HARSHA I.A.S.
HD
5:44 p

గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల పై స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన పనులు చివరి దశకు చేరుకున్నాయని, పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను వారం రోజుల వ్యవధిలో పూర్తి చేసి సంబంధిత బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తు , టాయిలెట్ల నిర్మాణానికి మంజూరు చేసిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్ విభాగం ద్వారా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ల నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ధర్మారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు ప్రారంభించామని, వీటిని నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా టెండర్ దశలో ఉన్న 18 సబ్ సెంటర్ల పనులు త్వరగా ప్రారంభించే దిశగా టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని , మంజూరు చేసిన పనులను త్వరగా గ్రౌండ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి జి రవీందర్, ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, సంబంధిత అధికారులు,ఏ. ఈ . లు,తదితరులు పాల్గొన్నారు.

వంశి భరత్ నినన్(వి.బి.ఎన్) ఫౌండేషన్ ద్వారా నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం...

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి : అక్టోబర్ 16: నాగార్జునసాగర్ నియోజక వర్గం

నిరుపేద కుటుంబానికి చెంది గత సంవత్సరం నుండి పక్షవాతం (అనారోగ్యం)తో మంచాన పడిన నందికొండ మున్సిపాలిటీ 6 వ వార్డు కు చెందిన దొంతాల కృష్ణ కిషోర్ కు బుధవారం వి.బి.ఎన్ సంస్థ వ్యవస్థాపకులలో ఒకరైన నినన్ ఆధ్వర్యంలో రూపాయలు 5000/- తక్షణ సహాయం చేయటం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గత కరోనా కాలం నుండి విద్యా వైద్య పరంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి తమ సంస్థ ద్వారా ఎంతో కొంత ఆర్థికంగా సహాయపడుతూ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఇందులో భాగంగా బుధవారం నందికొండ 6వ వర్డు కు చెందిన కృష్ణ కిషోర్ కు ఆర్థిక స్తోమత ఇబ్బందికరంగా ఉండి వైద్యం చేయించు కొనుటకు ఇబ్బంది పడుతూ ఉన్నట్టు తెలుసుకొని తమ వంతు గా తక్షణ సహాయం కింద 5000/- రూపాయలు ఇవ్వడం జరిగిందని అదేవిధంగా ఇంకా దాతలు ఎవరైనా ముందుకు వచ్చి వారి ఆరోగ్యం కుదుట పడుటకు ఆర్థికంగా సహాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సైదెందర్ (చిట్టి) , రామకృష్ణ, భాస్కర్ ,కారంపూడి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

ఆత్మకూరు మండల ప్రజలకు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వంగ శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల ప్రజలకు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . ఆరోగ్యమే మహా భాగ్యం అని పెద్దలు చెప్పిన మాట అక్షర సత్యమని అన్నారు . ప్రతి ప్రాణికి ఆహారం ముఖ్యమని ఆహారం లేకపోతే జీవం ఉండదు అని అన్నారు . స్వామి వివేకానంద వారి ఉపన్యాసంలో కూడా ఆకలితో ఉన్న వాడికి ముందు అన్నం పెట్టు తరువాతనే ఏదైనా చెప్పు అన్న మాటలను గుర్తు చేశారు . మనిషి అయినా ఇతర జీవాలు అయినా ఆహారం సరిగ్గా తీసుకోకపోతే ఎదుగుదల ఉండదు అని అన్నారు . ప్రతి ఒక్కరూ కడుపు నిండా ఆహారం తీసుకుంటేనే అందుకు తగ్గట్టుగా పని చేస్తారని అన్నారు . నేటి యువత జంక్ ఫుడ్ కి అలవాటు పడుతున్న తరుణంలో వాటికి దూరంగా ఉండాలని సూచించారు . మంచి బలవర్ధకమైన పోషకాలు పుష్కలంగా వుండే ఆహారాన్ని తీసుకోవాలని కోరారు .

ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధించిన అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండల కేంద్రంలో పర్యటించారు. ధర్మారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఏపిఎం కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న రిన్నోవేషన్ పనులను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఖిలా వనపర్తి లోని ప్రభుత్వ భూములను సర్వే చేసి శనివారం వరకు అందించాలని, అనంతరం బొమ్మ రెడ్డి పల్లి గ్రామంలో ప్రభుత్వ భూముల సర్వే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.మండలంలోని కోర్టు కేసులు, ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మండలం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం, ఇతర మౌలిక వసతులు ఉండేలా చూడాలని లేనిపక్షంలో అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ధర్మారంలోని ఏపీఎం కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించడానికి గుర్తించిన భూమిని కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించి ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఆరోగ్య కేంద్ర నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ధర్మారం మండల తహసిల్దార్ మొహమ్మద్ ఆరిఫ్, మండల ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల పంచాయతీ అధికారి రమేష్, ఏపిఎం తులసీ మాత, ఏపిఓ రవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి సరికారు

పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించే ముందు నిరుద్యోగుల బాధలను మరియు ఉపాధ్యాయుల బాధలను గుర్తు చేసుకోండి సామాజిక కార్యకర్త – గట్టు సాయిరాం ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

కరీంనగర్ ,ఆదిలాబాద్,నిజామాబాద్,మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో జోరుగా హామీలు ఇస్తూ ప్రచారం కొనసాగిస్తున్న అభ్యర్థులు ఈ హామీలన్నీ ఎన్నికలు ముగిసినత వరకే ఎన్నికల ముగిసినక కూడా ఉంటాయా ఏక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టు లాగా ప్రవర్తిస్తారు గెలుపొందిన అభ్యర్థి కొంతమంది అభ్యర్థులు నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని ఇంకొంతమంది అభ్యర్థులు ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తామని ఇలాంటి దొంగ మాటలతో ఉపాధ్యాయులను మరియు నిరుద్యోగులను మోసం చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గతంలో నిరుద్యోగుల సమస్యలు వచ్చినప్పుడు ప్రైవేటు ఉపాధ్యాయులకు సమస్యలు వచ్చినప్పుడు నువ్వు ఎక్కడున్నావని నేను అడుగుతున్నాను నీది ఒక ప్రైవేట్ సంస్థ నీ సంస్థలో అనేకమంది ఉపాధ్యాయులు బాధపడుతున్నారు లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేసే నువ్వు నిరుద్యోగులకు న్యాయం చేస్తావా ఉపాధ్యాయులకు న్యాయం చేస్తావా అని నేను అడుగుతున్నాను నీ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు ఒక్క రూపాయి ఫీజు తక్కువ చేయండి అని వస్తే నువ్వు అందుబాటులో ఉండని పరిస్థితి అలాంటిది నువ్వు ఈ నిరుద్యోగుల కోసం ఈ ఉపాధ్యాయుల కోసం అండగా ఉంటానంటే ఎలా నమ్మాలి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ఇప్పటికైనా ఈ దొంగ మాటలను మాని ఒక మంచి మాటలతో ప్రచారం కొనసాగించండి నిరుద్యోగులారా గతంలో మీరు ఓటు వేసి గెలిపించిన అభ్యర్థి మీకు ఇంతవరకు న్యాయం చేశారు అనేది గుర్తు చేసుకుని సరైన వ్యక్తికి ఓటు వేసి మీకు ముందు వచ్చే సమస్యలకు అడ్డుకట్టలాగా నిలబడే నమ్మకమైన వ్యక్తికి ఓటు వేసి గెలిపించగలరని కోరుకుంటున్నాను.

ఆత్మీయుల మధ్య విష్ణువర్ధన్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక/ కేసముద్రం /అక్టోబర్ /16

జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ . అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పానుగంటి విష్ణువర్ధన్ జన్మదిన వేడుకలను కేసముద్రం మండల కేంద్రంలో ఆత్మీయుల మధ్య ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామీణ వైద్యులు అలీ బాబా ముఖ్యఅతిథిగా హాజరై విష్ణువర్ధన్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం కేసముద్రం కౌండిన్య గౌడ సేవా సంఘం సభ్యులు గాడిపెల్లి కృష్ణమూర్తి. ఏనిగ శ్రీకాంత్ రెడ్డి.గుండెల నరేష్ శాలువా కప్పి విష్ణువర్ధన్ ను శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అలీబాబా మాట్లాడుతూ పానుగంటి విష్ణువర్ధన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా చేస్తున్నటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరియు భారత రాజ్యాంగం కల్పించిన సామాన్య ప్రజల హక్కుల పై చేస్తున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని ప్రతి ఒక్కరు కూడా సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం విష్ణువర్ధన్ మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా ప్రత్యక్షంగా .సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

గాలికుంటువ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకోండి.

ఇటిక్యాలపశువైద్యాధికారి డాక్టర్ భువనేశ్వరి.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

జోగులాంబ,గద్వాలజిల్లా ఇటిక్యాల మండల పశు వైద్యాధికారి డాక్టర్ భువనేశ్వరిఆధ్వర్యంలో బుధవారంన పుటాన్ దొడ్డి, ధర్మవరం, షేక్పల్లి గ్రామాలలోఉచితగాలికుంటువ్యాధి,నిరోధక టీకాలకార్యక్రమంనిర్వహించారు. పుట్టానుదొడ్డి గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లాపశు వైద్యమరియుపశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణ చేశారు.ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్. వెంకటేశ్వర్లు రైతులతో మాట్లాడుతూ ప్రతి పశువుకు తప్పనిసరిగా మూడు(3)నెలలపైబడిన వాటికి గాలికుంటు వ్యాధి(ఎఫ్ఎండి) వ్యాధి నిరోధకటీకాలువేయించి వ్యాధులబారినపడకుండాపశువులనుకాపాడుకోవాలనిడాక్టర్.వెంకటేశ్వర్లురైతులకుతెలియజేశారు. బుధవారంన(145) తెల్ల పశువులకు(110)గేదెలకుగాలికుంటువ్యాధినిరోధక టీకాలు వేయడం జరిగిందని ఇటిక్యాల పశు వైద్యాధికారి డాక్టర్ భువనేశ్వరితెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ భువనేశ్వరి, వి ఎల్ ఓ మాసుమన్న పశువైద్య సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

తాళిపేరు సెకండ్ జోన్ కి నీరు అందించాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

తాళిపేరు కెనాల్ సెకండ్ జోన్ పరిధిలోకి వచ్చే దుమ్ముగూడెం మండలంలోని సాగు భూములకు ఈ సంవత్సరం సాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ నీటిపారుదల శాఖ అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం పెద్ద నల్లబెల్లి గ్రామంలో కామ్రేడ్ మట్టముద్దరాజు అధ్యక్షతన నిర్వహించిన గ్రామ శాఖ మహాసభలలో మట్ట ముద్దరాజు పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ మహాసభలలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ 2022-2023 సంవత్సరానికి ఫస్ట్ జోన్ కి నీళ్లు ఇచ్చారని, 2023-24 సంవత్సరానికి సెకండ్ జోన్ కి నీరు ఇస్తామని, కెనాల్ మరమ్మత్తులు సాకుతో నీరు ఇవ్వకుండా మరుసటి సంవత్సరం ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అధికారుల హామీ ప్రకారం ఈ సంవత్సరం సెకండ్ జోన్ కి సాగునీరు అందజేసి, కెనాల్ మరమ్మత్తులు ఏమైనా ఉంటే మార్చి 15 తర్వాత మరమ్మతులు చేపించాలని అధికారులను కోరారు. మళ్లీ మరమ్మత్తులని నీరు ఆపితే రైతాంగం నష్టపోయే పరిస్థితి వస్తుందని, రైతులంతా పెద్ద ఎత్తున తరలివెళ్లి తాళి పేరు ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ముట్టడించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు. మూడో జోన్ కి నీరు రాదు కాబట్టి ఇప్పుడు రిపేర్ పనులన్నీ మూడో జోన్ లో చేయాలని, మార్చి 15 తర్వాత మొదటి,రెండో జోన్స్ లో పనులు మొదలు పెట్టాలని ఆయన సూచించారు. ఇది రైతు ప్రభుత్వం అని ప్రభుత్వం చెబుతున్న దృష్ట్యా అధికారులు సానుకూలంగా స్పందించి రైతాంగానికి నష్టం లేకుండా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మర్మం చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు కే గోవర్ధన్, యాకూబ్ రెడ్డి, కొన్నే రాములు, నరసింహారావు, రామ్మూర్తి, విజయలక్ష్మి, సుజాతతదితరులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రయిస్తున్న ఇరువురి అరెస్ట్

ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

గుడుంబా విక్రయిస్తున్న ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తహసిల్దార్ ముందు బైండోవర్ పరిచి రిమాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్, ఎస్సై కె ఎస్ ఎస్ ఎన్ రాజు, లు తెలిపారు. మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీకి చెందిన బండారి స్వాతి, వడ్డెర కాలనీ శాంతినగర్ కు చెందిన కోట స్వరూప,గతంలో గుడుంబా విక్రయించగా అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు తహసిల్దార్ ముందు హాజరు పరచడంతో మరోసారి గుడుంబా విక్రయించమని ఒప్పుకొని వచ్చి మళ్లీ గుడుంబా విక్ర యించడంతో బుధవారం ఇరువురిని అదుపులోకి తీసుకొని తహసిల్దార్ ముందు హాజరుపరచగా విక్రయ దారులు ఇరువురిని మందలించి గతంలో చేసిన తప్పిదం మళ్లీ చేయడంతో వారిని రిమాండ్ తరలించాలని ఆదేశించడంతో ఎస్సై రాజు, కరీంనగర్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

బ్రాహ్మణపల్లి లో త్రాగునీటి పైప్ లైన్ల లీకేజీలు..

తెలంగాణ ప్రభుత్వము
గ్రామపంచాయితి కార్యాలయము
గ్రా.బ్రాహ్మణపల్లి
మం. వీణవంక
జి. కరీంనగర్

కలుషితమవుతున్న త్రాగునీరు.. బురదమయంగా మారుతున్న రోడ్లు...

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో వాడవాడనా త్రాగునీటి పైపులైన లీకేజీలతో పలుచోట్ల రోడ్లు బురదయంగా మారి, నీటి కాలువలు తలపిస్తున్నాయి. గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా, వాడవాడనా పైప్ లైన్ల లీకేజీలు వల్ల,నీరు నిల్వ ఉండడం వల్ల ఈగలు, దోమలు త్వరగా అభివృద్ధి చెంది, రోగాలకు కారణమవుతున్నాయని, అంతేకాక ఆగి ఉన్న మురికి నీరు పైప్ లైన్ లోకి చేరి, త్రాగునీరు కలుషితమవుతుందని , ఒక వైపు తెలంగాణ ప్రభుత్వం గ్రామ గ్రామాన ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛమైన నీటిని, ప్రతి ఇంటికి అందించాలని ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకాన్ని చేపట్టిన, బ్రాహ్మణపల్లి జిపి అధికారుల నిర్లక్ష్యంతో, కలుషితమైన త్రాగునీటిని త్రాగాల్సి వస్తుందని, గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం వస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా, మండల మిషన్ భగీరథ అధికారులు, నీటి సరఫరాధికారులు మేల్కొని, సత్వరమే పైప్ లైన్లను ఆధునికరించాలని, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ప్రతి మారుమూల గ్రామ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలి. జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కనుకుల గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ, ప్రతి మారుమూల గ్రామ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలనే ఉద్దేశ్యంతో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కుటుంబ తగాదాలు, ఆస్తి తగాదాలు కు సంబంధించి సుల్తానాబాద్ కోర్టులో న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించినట్లయితే తగు న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. గ్రామాల్లో వివిధ పనులకు వెళ్ళే కార్మికులకు ప్రభుత్వం భీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వరకట్నానికి అరికట్టాలని గ్రామ ప్రజలకు పిల్పునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ ఆవుల లక్ష్మీరాజం, లోక్ అదాలత్ సభ్యులు ఆలూరి శ్రీనివాసరావు, న్యాయవాదులు మేకల తిరుపతి రెడ్డి, ఆకారపు సరోత్తం రెడ్డి, నేరెళ్ల శంకరయ్య, గ్రామ కార్యదర్శి రాధ పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ సమస్యలు మారడం లేదు...

ఏఐటీయూసీ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నిర్మాణ మహాసభలు డిసెంబర్ 22న హైదరాబాదులో జరుగుతున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో మధ్యాహ్న భోజన వర్కర్స్ ను ఐక్యం చేయడానికి యూనియన్ బలోపేతంకై కృషి చేయాలని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కడారిసునీల్ మాట్లాడుతూ, మధ్యన భోజన పథకం వర్కర్ సమస్యలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ప్రభుత్వాలు పరిపాలన ప్రజాప్రతినిధులు మారిన మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ సమస్యలు మారడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్న భోజన వర్కర్స్ కు ప్రతినెల 10 వేల రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పేదరికంలో ఉన్న బడి ఈడు పిల్లలను బడికి పంపే ఉద్దేశంతో నిరక్షరాస్యత నిర్మూలించి అక్షరాస్యత పెంచడం కోసం మధ్యాహ్నం భోజనం పథకం మరియు వర్కర్స్ ఎంతో కృషి చేస్తున్నారని ప్రభుత్వం వారిని గుర్తించాలని కోరారు. విద్యాశాఖ మధ్యాహ్న భోజనంకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.పెద్దపెల్లి జిల్లా 14 మండలాల్లో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నిర్మాణం విస్తరణ బలోపేతం కై మహాసభలు జరిపి జిల్లా మహాసభలకు సన్నద్ధం కావాలని సమస్యల పరిష్కారం కు యూనియన్ బలోపేతమే మార్గదర్శకం అని అన్నారు. మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ ఐక్యంగా పెద్దపల్లి జిల్లాలో బలోపేతంకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు పెండింగ్ లో ఉన్న మూడు నాలుగు నెలల. బిల్లులు వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్లో జరిగే రాష్ట్ర నిర్మాణ మహాసభ తదనంతరం సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రభుత్వ స్పందించకపోతే తెలంగాణ రాష్ట్రంలో దీర్ఘకాలిక సమ్మెకు యూనియన్ పిలుపు నిచ్చే ఆలోచన ఉంటుందని ఏఐటీయూసీ పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ తెలియజేశారు.

మెగా రక్తదాన శిబిరానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కి ఆహ్వానం..

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. (కరుణాకర్)16.అక్టోబర్.

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి 01 గంటల వరకు నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ని ఆహ్వానించడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తం దొరకకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారని వారి ఇబ్బందులను తొలగించడానికి ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, యువత రక్తదానానికి ముందుకు రావాలని,రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ గారి ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు.రక్తదానం చేయాలనుకున్న వారు 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తలసేమియా సికిల్ సెల్ సొసైటీ నిర్వాహకులు కోటపాటి రత్నావళి,కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,కామారెడ్డి జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పప్పుల రాజేంద్రప్రసాద్ లు పాల్గొనడం జరిగింది.

అగ్రికల్చర్ ఆఫీసర్ గా ఎంపికైన గన్ను సింధూజ

రాష్ట్ర వ్యాప్తంగా 148 పోస్టులలో ఓపెన్ కేటగిరీలో ఎంపికఓపెన్ కేటగిరి లో స్టేట్ 31 ర్యాంక్ ధర్మపురి మండల వ్యవసాయ అధికారిగా నియామకంబిఎస్సి అగ్రికల్చర్ లో యూనివర్సిటీ మొదటి ర్యాంక్ తండ్రి ఆశయసాధన కోసమే ఉద్యోగం సాధించాను...సింధూజ సింధూజ ని అభినందించిన గ్రామస్తులు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

CONVOCATION
10th June, 2024

తెలంగాణ వ్యవసాయ, సహకార శాఖలో 148 అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి టీఎస్పీఎస్సీ ఉద్యోగ ఎంపిక పరీక్ష నిర్వహించగా ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన గన్ను సింధూజ ఓపెన్ కేటగిరి లో 31 ర్యాంకు సాధించి వ్యవసాయ అధికారిగా ఎంపికై బుధవారం ధర్మపురి మండల వ్యవసాయ అధికారిగా నియామక పత్రం పొంది జిల్లా వ్యవసాయ కార్యాలయంలో రిపోర్ట్ చేశారు..సిరిసేడు కి చెందిన గన్ను శ్యామ్ సుందర్ - అరుణ ల కుమార్తె గన్ను సింధూజ మొదటి నుండి చదువులో ముందుండేది.. బి ఎస్ అగ్రికల్చర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీలో 2021 లో చదివి యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించింది.. 2023 మే నెలలో టీఎస్పీఎస్సీ నిర్వహించిన పోటీ పరీక్షలో హాజరు కాగా 2024 జూన్ లో వచ్చిన ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలో ఓపెన్ కేటగిరిలో 31 ర్యాంకు సాధించి ఉద్యోగం కైవసం చేసుకుంది.....వైశ్య కుటుంబానికి చెందిన తండ్రి గన్ను శ్యామ్ సుందర్ ఫర్టిలైజర్ షాప్ ద్వారా ఎంతో మంది రైతులకు సేవలను అందిస్తూ రైతులు పడే కష్టాన్ని స్వయంగా చూసి తన కూతురు సింధూజ ను ఎట్లయినా వ్యవసాయ అధికారిగా చేసి రైతులకు సేవలందించాలనే దృక్పథంతో సింధూజ ను బిఎస్సి అగ్రికల్చర్ చదివించి పోటీ పరీక్షలకు తానే స్వయంగా తీసుకెళ్తూ ప్రిపేర్ చేపించేవాడు.. రెండు సంవత్సరాల క్రితం కూతురు సింధూజ ను పోటీ పరీక్షలకు హాజరయ్యేందుకు ఉదయం హన్మకొండ సెంటర్ కి తీసుకెళ్తుండగా గూడూరు అంబాల గ్రామల మధ్య బస్సు యాక్సిడెంట్ లో తండ్రి తన కళ్ళ ముందే మృతి చెందాగా గుండె నిబ్బరం చేసుకొని సింధుజ తన తండ్రి ఆశయాలను నిలబెట్టాలనేటువంటి సంకల్పంతో తను ఎలాగైనా అగ్రికల్చర్ ఆఫీసర్ కావాలనేటువంటి లక్ష్యం తో నేడు వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించి తండ్రి ఆశయాలను నిలబెట్టింది..ఈ సందర్భంగా సింధుజ మాట్లాడుతూ భవిష్యత్తులో రైతులకు సేవలు అదించడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.. సిరిసేడు గ్రామంలో మొట్టమొదటిసారి వ్యవసాయ శాఖలో ఉద్యోగం సాధించిన సింధుజను విద్యాభిమానులు, గ్రామస్తులు అభినందించారు..

GOVERNMENT OF TELANGANA
DEPARTMENT OF AGRICULTURE
LIST OF DIST AGRICULTURE OFFICERS
తెలంగాణ ప్రభుత్వము
వ్యవసాయ శాఖ
DISTRICT AGRICULTURE OFFICE
జిల్లా వ్యవసాయ అధికారి

కనీస మద్దతు ధర పై పత్తి కొనుగోలు సిద్దంగా ఉండాలి

అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ జిన్నింగ్ మిల్లులకు పత్తి తీసుకుని రావాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో వచ్చే పత్తి పంటను కనీసం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో పత్తి కొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, మార్కెట్ లో నాణ్యమైన పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువగా రేట్ పలికితే వెంటనే సిసిఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారుపత్తి 8 శాతం తేమ ఉన్నట్టయితే కనీస మద్దతు ధర రూ.7521/- ఉన్నదని. పత్తి రైతులు తమ పత్తిని తక్కువ ధరకు దళారులకు కానీ, వధ్యవర్తులకు కానీ, ఇతరులకు కానీ అమ్ముకోకుండా పత్తి ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు సీసీఐ వారిచే ఏర్పాటు చేయబడిన జిల్లాలోని నాలుగు కొనుగోలు కేంద్రాలలో మాత్రమే అమ్ముకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.జిల్లాలో పెద్దపెల్లి మార్కెట్ యార్డ్ పరిధిలో రెండు జిన్నింగ్ మిల్లులు, సుల్తానాబాద్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు, కమాన్ పూర్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు మొత్తం నాలుగు జిమ్మింగ్ మిల్లులలో అక్టోబర్ 16 నుండే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని అన్నారుపత్తి రైతులు తమ పత్తిని తీసుకొని వచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకొవాలని , నాణ్యమైన పత్తి పంటను వెంటనే కనీస మద్దతు ధర పై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పత్తి పంట కొనుగోలు నిమిత్తం జిన్నింగ్ మిల్లులో నీరు , టాయిలెట్ అవసరమైన పరికరాలు మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు పత్తి పంట తీసుకొని వచ్చే రైతులు తమ బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డుతో లీంక్ చేయాలని, దీనిపై రైతులలో అవసరమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో ఉంచాలని అన్నారు.రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువకు పత్తి పంట అమ్మవద్దని, మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దని, ప్రైవేట్ వ్యాపారుల వద్ద మద్దతు ధర లభించని పక్షంలో నేరుగా జన్మింగ్ మిల్లులకు వచ్చి పత్తి పంట అమ్ముకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పత్తి పంటను క్రాప్ బుకింగ్ ప్రకారం సమీపంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు మ్యాప్ చేయాలని అన్నారు. ఒకే రోజు అధిక సంఖ్యలో రైతులు పత్తి తీసుకుని రాకుండా జాగ్రత్త వహించాలని రైతులకు జిన్నింగ్ మిల్లుల సామర్థ్యం ప్రకారం టోకెన్లు జారీ చేయాలని అన్నారు. పత్తి తరలింపు కోసం అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారుపత్తి పంట తేమ శాతం పై కర పత్రాలను విస్తృతంగా ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అగ్ని ప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఆది రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు, జిల్లా తూనికల కొలతల అధికారి విశ్వేశ్వర్ , మార్కెట్ కార్యదర్శులు, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు ఓనర్లు, అడ్తి దారులు, ఖరీదు దారులు , సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ గా ఎన్నికైన మొగులయ్యకు శుభాకాంక్షలు తెలిపిన మందిపాల్ వెంకట్

ప్రజాగొంతుక,చౌడాపూర్:

పరిగి నియోజకవర్గ పరిధిలోని కులకచర్ల మండల సొసైటీ చైర్మన్ మొగులయ్య ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్ బుధవారం రోజున డిసిసిబి చైర్మన్ కనకం మొగులయ్యను కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిపి చైర్మన్ కనకం మొగులయ్య మాట్లాడుతూ రైతులకు సొసైటీ ద్వారా తాను చేస్తున్న సేవలను గుర్తించి తనకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డైరెక్టర్ గా స్థానం కల్పించడం వల్ల మరింత బాధ్యత పెరగడమే కాకుండా జిల్లాలో కులకచర్ల మండల సొసైటీని ప్రథమ స్థానంలో ఉంచుతానని అన్నారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి దిశగా చేర్చడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగాని అంజనేయులు,కామునిపల్లి వెంకట్,చిన్న వెంకట రాములు,మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కార్డు ఉన్నవారి కి ఉచిత ల్యాబ్ పరీక్షలు...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

బుధవారం రోజున ఓదెల గ్రామ పంచాయతీ వద్ద లేబర్ కార్డు ఉన్నవారికి ఉచితముగా సి ఎస్ సి ద్వారా 30 మంది కి ల్యాబ్ పరీక్షలు నిర్వహించినారు సి ఎస్ సి ద్వారా పరీక్షలు చేస్తున్న సిబ్బంది రాకేష్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం లేబర్ కార్డు ఉన్నవారికి రక్తం మూత్రం థైరాయిడ్ షుగర్ వంటి 40 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నౌండ్ల రాకేష్ పల్లె మనోహర్ తదితరులు ఉన్నారు.

వికారాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ లింగ్యా నాయక్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ప్రజాగొంతుక,చౌడాపూర్: బుధవారం రోజున వికారాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ లింగ్యా నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్తినేని సుధాకర్ రెడ్డి,ఉమ్మడి మండలలా మాజీ జడ్పీటీసీ కాట్రావత్ రాందాస్ నాయక్, మక్తవెంకటాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ తనయుడు చిలకల శంకర్,మక్తవెంకటాపూర్ తండా మాజీ వార్డు సభ్యులు విస్లావత్ రమేష్ నాయక్,విస్లావత్ శ్రీను తదితరులు ఉన్నారు.

అక్టోబర్ 17న మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

అక్టోబర్ 17న గురువారం శ్రీ ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ ఆది కవి మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాన్ని నూతన జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో అక్టోబర్ 17న ఉదయం 10:30 నిమిషాలకు నిర్వహిస్తున్నామని, ప్రజాప్రతినిధులు అధికారులు వివిధ బీసీ సంఘాల నాయకులు, అన్నివర్గాల ప్రజలు హాజరై శ్రీ ఆది కవి మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని బీసీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

మద్దికుంట ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంభం చేసిన. సొసైటీ చైర్మన్. పూలుచందు

కామారెడ్డి ప్రజగొంతుక ప్రతినిధి. అక్టోబర్ 16.24.

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామం లో ధాన్యం కేంద్రన్ని. సోసైటీ చైర్మన్. పూలుచందు నాయకు ప్రారంభం చేశారు. ఆయన మాట్లాడుతూ సెంటర్ లో అమ్మకొని రైతులు ప్రభుత్వ మద్దత్తు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో. అన్నారం డైరెక్టర్. స్వామి గౌడ్. అక్కపూర్ డైరెక్టర్. మరియు సింగరాయపల్లి డైరెక్టర్. తోట భూమన్న. సీఈఓ చంద్రరెడ్డి.ఏఈఓ. శ్రీనివాస్.సెంటర్ ఇంచార్జి. కరుణాకర్. గ్రామ. కాంగ్రెస్ నాయకులు. నర్సారెడ్డి. మండల కాంగ్రెస్ ఓబీసీ. నాయకులు. బండి ప్రవీణ్. బాబు. రైతులు. రాజిరెడ్డి. బాలరాజ్ గజ్జెల. తోట. స్వామి. సాయిరెడ్డి. రవీందర్. తదితరులు నాయకులు. రైతులు పాలొగొన్నారు.

రావినూతల చర్చి నిర్మాణానికి మంత్రి పొంగులేటి రూ.20వేల విరాళం

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

బోనకల్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల విజ్ఞప్తి మేరకు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రావినూతల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చికి రూ. 20వేలను ఉదయం ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో విరాళంగా అందించారు. భవిష్యత్తులోనూ చర్చి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విరాళం అందుకున్న చర్చి నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, చర్చి నిర్వాహకులు ఏసుపోగు ప్రభాకర్, తాళ్లూరి రత్నం, తాళ్లూరి ఏసు, తుడుం ప్రసాద్, తాళ్లూరి సామియేలు, కాంపాటి జాన్, తాళ్లూరి వెంకటి తదితరులు ఉన్నారు.

చేపల పంపిణీ కార్యక్రమం లో జనగామ ఎమ్మెల్యే పల్లా

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట్ట///జనగామ జిల్లా నర్మెట మండలం

బొమ్మకూర్ మరియు మల్లన్న గండి రిజర్వాయర్లో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఉచిత చేపల పంపిణీ కార్యక్రమం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొమ్మకు డ్యామ్ లో 1,20,000 మల్లన్న గండిలో 1,80,000 చేప పిల్లలను పంపిణీ చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా మత్స్య శాఖ అధ్యక్షులు నీల రాజు డిఎఫ్ ఓ రాణా ప్రతాపు మత్స్య శాఖ డైరెక్టర్లు తుపాక సంపత్ నిమ్మల స్వామి బొమ్మకు రిజర్వాయర్ మత్స్యశాఖ అధ్యక్షులు చింతల యాదయ్య. గండిరామారం సొసైటీ అధ్యక్షుడు రాజు జనగామ జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం ఇట్టబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు

ఫుట్బుబాల్ జట్టుకు ఎంపికైన ట్రినిటీ విద్యార్థులు

పెద్దపల్లి జిల్లా/ ప్రజా గొంతుక/ న్యూస్:

పెద్దపల్లి జిల్లాలో ఎస్ జి ఎఫ్ అండర్ 14 విభాగంలో ఫుట్ బాల్ సెలక్షన్స్ లో ట్రినిటీ సిబిఎస్ ఈ స్కూల్ విద్యార్థులు జె.ఆర్య వి.కృష్ణ మనోహర్ పెద్దపల్లి ఫుట్ బాల్ అండర్ 14 జట్టులో ఎంపికయ్యారు ఈనెల ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలు 8 ఐ ఎన్ సి కాలనీలో జనరగనున్నాయి. వీరినిన ట్రినిటీ సంస్థల చైర్మన్ దాసరి మమత ప్రశాంత్ రెడ్డి. ప్రిన్సిపాల్ రత్నమాల బీహార్ .మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

చాకల్ పల్లి నుంచి ఫతేపూర్ వరకు బీటీ రోడ్డు మంజూరు

హర్షం వ్యక్తం చేసిన చాకల్ పల్లి గ్రామ ప్రజలు

ప్రజాగొంతుక,చౌడాపూర్:మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామం నుంచి ఫతేపూర్ వరకు బీటీ రోడ్డు మంజూరైన సందర్భంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కి చాకల్ పల్లి గ్రామ ప్రజలు, నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.గత ఎన్నికల సమయంలో చాకల్ పల్లి గ్రామం నుంచి పతేపూర్ వరకు బీటి రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చి, ఇచ్చిన మాట ప్రకారం బీటి రోడ్డు మంజూరు చేయడం పట్ల చాకపల్లి గ్రామ ప్రజలు,నాయకులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ,గ్రామంలో సీట్లను పంచుతూ వర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్,కృష్ణయ్య,రాములు, లక్ష్మయ్య,నీరసబ్ తండా మాజీ సర్పంచ్ రాజు నాయక్,వెంకటయ్య,యాదయ్య, పరమేష్,కిషన్,గోన్య,అంజయ్య, శ్రీనివాస్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దాలి

నూతన ఉపాధ్యాయులకు సూచించిన తహసిల్దార్

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

విద్యార్థుల భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దాలని, విద్యార్థుల పట్ల బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన చేయాలని నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు దుమ్ముగూడెం మండల తహసిల్దార్ ఎం. అశోక్ కుమార్ సూచించారు. ఇటీవల వెలువడిన డీఎస్సీ 2024 ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన 20 మంది నూతన ఉపాధ్యాయులు బుధవారం విధుల్లో చేరారు. స్థానిక మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ సున్నం సమ్మయ్య, మండల తహసిల్దార్ ఎం.అశోక్ కుమార్ సమక్షంలో మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలలో విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సున్నం సమ్మయ్య, ఎంఎన్ఓ ఏ.వి రామారావు, ఏజే ప్రభాకర్ తో పాటుగా వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

భూ సేకరణ పరిహారంలో ఇబ్బందులు ఉంటే దరఖాస్తు సమర్పించాలి

అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

సింగరేణికి సంబంధించి బుధవారం పేట గ్రామంలో చేస్తున్న భూ సేకరణ ప్రక్రియలో ఇబ్బందులు ఏవైనా ఉంటే దరఖాస్తు సమర్పించాలని అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు బుధవారం అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలో సింగరేణి భూసేకరణ ప్రక్రియపై సంబంధిత రైతులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, సింగరేణి ఆర్జి 3 కి సంబంధించి రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలో 88 ఎకరాల 20 గుంటల భూమి భూసేకరణ చేస్తున్నామని అన్నారు. భూ సేకరణ అవార్డు ఎంక్వైరీ, పి.ఎన్.డి.పి సమయంలో ఎవరైనా రైతులు మిస్సైనా, లేదా రైతుల పొలాల్లోనే చెట్ల నిర్మాణాలు మిస్సైనా, వాటికి పరిహారం రాని పక్షంలో దరఖాస్తు సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఎస్.డి.సి ప్రత్యేక డిప్యూటీ తహసిల్దార్ తిరుపతి, సింగరేణి అధికారులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

8 నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు... అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ తర్వాత జిల్లాలో 8 నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో పెద్దపల్లి, రామగుండం ,మంథని 3 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని అన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 1, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3, మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 4 నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కై ప్రతిపాదనలు చేసి అట్టి వివరాలను రాజకీయ పార్టీలకు తెలియజేసామని అన్నారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3 పోలింగ్ కేంద్రాల లొకేషన్ మార్పు ప్రతిపాదనలు పంపామని అదనపు కలెక్టర్ తెలిపారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3 పోలింగ్ కేంద్రాలు, మంథని నియోజకవర్గం పరిధిలో 3 పోలి కేంద్రాల పేర్ల మార్పు ప్రతిపాదన సైతం పంపడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టి సారించాలని, అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 28 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 24 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో భాజపా పార్టీ ప్రతినిధి పి.సంపత్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి శశి భూషణ్, సిపిఎం పార్టీ ప్రతినిధి సి. రవీందర్, భారాసా పార్టీ ప్రతినిధి యూ. రాజ్ కుమార్, తెదెపా పార్టీ ప్రతినిధి ఏ.మల్లారెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 16:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, ఉసిరిక పల్లి గ్రామ శివారులో బుధవారం సాయంత్రం జరిగినటువంటి ఘోర రోడ్డు ప్రమాద కుటుంబ సభ్యులను శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి, ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ గుప్తా, మరియు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఘోర రోడ్డు ప్రమాదం ఏడుగురు మృతి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 16: మెదక్ జిల్లా.

మెదక్ జిల్లా. శివంపేట మండలం, ఉసిరిక పల్లి గ్రామ శివారులో వేగంగా వెళుతున్న బెలినో కారు అదుపుతప్పి వాగులో బోల్తా పడింది. జెసిపి సహాయంతో మృతదేహాలను బయటకు తీశారు. ప్రమాదంలో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు, ముగ్గురు పిల్లలు మృతి చెందారు. కార్ డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. మృతుల రత్నాపూర్, తాళ్లపల్లి, పాము తాండ వాసులుగా పోలీసులు గుర్తించారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

టి యు సి ఐ లో ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయండి

TUCI లో IFTU
విలీన సభ

ఐఎఫ్టియు జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు
ప్రజా గొంతుక అక్టోబర్ 16 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రంలో ఈనెల 20 న హైదరాబాదులో జరిగే.టి యు సి ఐ లో ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చెయ్యండి అని ఈ సందర్భంగా టి యు సి ఐ లో ఐఎఫ్టియు విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు మాట్లాడుతూ.భారతదేశంలో 14 రాష్ట్రాలలో సంఘటిత,అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న 3 విప్లవ కార్మిక సంఘాలు ఒకే సంఘంగా ఏర్పడుతున్న క్రమంలో గత 40 సంవత్సరాలుగా ఐ ఎఫ్ టి యు గా పనిచేస్తున్న విప్లవ కార్మిక సంఘం పేరును టి యు సి ఐ గా నామకరణం చేస్తూ అక్టోబర్ 20 న హైదరాబాద్.సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీన సభ నిర్వహించడం జరుగుతుందని,ఈ సభకు అన్ని వర్గాల కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్-మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు నూపా భాస్కర్,ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు నూపా సరోజినీ,ఐ ఎఫ్ టి యు యు పాల్వంచ ఏరియా కమిటీ అధ్యక్షులు వేల్పుల రమేష్,ఏరియా కమిటీ నాయకులు కీసరి వెంకటేశ్వర్లు,బత్తుల ఆంజనేయులు,ఒరుగంటి శ్రీను,పివైల్ నాయకులు తాటి నాగరాజు పాల్గొన్నారు.

నేడు కాసిందేవిపేట గ్రామంలో, స్వతంత్ర పశు వైద్యులు కీ.శే.బోయినపల్లి పాపారావు పెద్ద కర్మ

ములుగు అక్టోబర్ 16 (ప్రజా గొంతుక న్యూస్):

ములుగు జిల్లా, కాసిందేవిపేట గ్రామంలో, స్వతంత్ర పశు వైద్యులైన కీ.శే. బోయినపల్లి పాపారావు గారు, స్వర్గస్తు లైనందున తేదీ:17-10-2024 రోజున మా నాన్న గారి దశ దిన కర్మ జరిపిస్తున్నాము. కావున దయచేసి మీ అందరికీ ఆహ్వానంనిచడమైనది.మీరందరూ వచ్చి మా నాన్న గారి ఆత్మశాంతి చేకూర్చ గలరనీ కోరుచున్నాము.ఆహ్వానించువారు:కుమారుడు, కూతురు, అల్లుడు.బోయినపల్లి మహేందర్ రావు,జనగామ శ్రీదేవి, సంపత్ రావు(గ్రామం: కాసిందేవిపేట,మం, జిల్లా: ములుగు.

సీపీఎం ఆత్మకూర్ మండల 8వ మహాసభలు జయప్రదం చేయండి

ప్రజా గొంతుక , యాదాద్రి (ఆత్మకూర్(ఎం)

ఆత్మకూరు యం మండల 8వ మహాసభ ఈ నెల 19 న శనివారం రోజున ఎం ఎస్ ఆర్ గాడెన్స్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు . ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం జరిగిన మహా సభ నుండి నేటి వరకు పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆత్మకూర్ యం మండలం లో అపష్కృతంగా ఉన్న అనేక సమస్యలు పరిష్కారం కోసం సీపీఎం అనేక క్రియాశీల పోరాటాలు నిర్వహించింది ప్రజా సమస్యలు తెలుసుకొవడం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉండి ఇంటింటి సర్వేలు నిర్వహించి ప్రజల వ్యక్తిగత సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం అనేకసార్లు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజలను సమీకరించి అనేక పోరాటాలు నిర్వహించింది సీపీఎం అని అన్నారు . ఈ ప్రాంతంలో త్రాగు నీరు, సాగు నీరు అవసరాలు తీరే పరిస్థితి లేదు అందువల్ల బసవపురం రిజర్వైవు నుంచి బునది గానీ కలువ పూర్తి చేసి గోదావరి నీళ్ళు అందించలనీ అదే విధంగా బిమలింగం కాల్వ మూసీ నీళ్ళ బదులు గోదావరి నీళ్ళు అందించాలి, ఈ ప్రాంత యువతకు ఉపాధి కొరకు పరిశ్రమ స్థాపనకు ప్రభుత్వం కృషి చేయాలని ఈ మహాసభ సందర్భంగా సీపీఎం డిమాండ్ చేస్తుంది.. ఈ మహాసభకు ముఖ్య అతిథిలు సీపీఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎండీ జహంగీర్ గారు సీపీఎం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు కామ్రేడ్ కల్లూరి మల్లేశం గారు హజ రవుతున్నరు.. ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్,టౌన్ కార్యదర్శి రాచమల్లు సత్తయ్య,తిమ్మాపురం గ్రామశాఖ కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ రెడ్డి, కందడి వెంకట్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు .

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి...

District Hub For Women Empowerment

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లా లోని పెద్దకల్వల గ్రామ మహిళలతో గ్రామీణ మహిళా దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని

ఈ కార్యకారమం లో జిల్లా మహిళా సాదికరిత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ,జెండర్ స్పెషలిస్ట్, చెంద్రు స్వప్న, ఫైనాన్స్ లిట్రసి సేరు సంధ్యారాణి మాట్లాడుతూ..మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని తెలిపారు, మహిళలకు ఆడపిల్లలకు రక్షణ కొరకై, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సఖి కేంద్రం,చైల్డ్ హెల్ప్ లైన్, భరోసా, షీ టీం వంటి ఎన్నో భద్రత కేంద్రాలు, మరియు చట్టాలు, మరియు హెల్ప్ లైన్ నంబర్లు ఉన్నాయని తెలిపారుమరియు ఆర్థిక అక్షరాస్యత గురించి వివరించారు, ఆర్థిక అక్షరాస్యత మహిళా సాధికారతకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు,మరియు, మహిళలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలని, ఫోన్లలో వచ్చే అనవసర మెసేజెస్ మరియు లింకులకు యాప్ లకు ప్రలోభం కావద్దని తెలిపారు. అనంతరం విద్యానగర్ లోని పదవ అంగన్వాడి సెంటర్ కు హాజరై అక్కడికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు పౌష్టికాహారము, మరియు పోషక విలువలను గురించి వివరించారు, అనంతరం సఖికేంద్రంలో స్వచ్ఛత హై సేవా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈకార్య క్రమం లో సఖి కోఆర్డినేటర్: స్వప్న, మరియు సఖి బృందం, ఐసిపిఎస్ సోషల్ వర్కర్: శ్రీనివాస్, మహిళా సాధికారత కేంద్రం అకౌంటెంట్: సమత, అంగన్వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

శివంపేట మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం.

ఆరా తీసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రమాదంపై వివరాలపై అధికారులకు ఆదేశాలు జారీ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 16.

మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని ఉసిరిక పల్లి గ్రామ శివారులో బుధవారం సాయంత్రం జరిగినటువంటి ఘోర ప్రమాద ఘటన పై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిబ్బంతి వ్యక్తం చేశారు. వెంటనే అధికారులతో మాట్లాడి జరిగిన ప్రమాదం పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్య చికిత్స తో పాటు అవసరమైన, సహాయం అందించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మృతి చెందిన బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సీసీ చార్జీల తగ్గింపుకు అవసరమైన చర్యలు చేపట్టాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

గ్రామ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, వారం రోజుల వ్యవధిలో మన గ్రామాలు పరిశుభ్రంగా తయారు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 3 వేల జనాభా ఉన్న గ్రామ పంచాయతీల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలలో ఉన్న నిధుల ఆధారంగా క్యాపిటల్ పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీలో సీసీ చార్జీలు, మల్టీ పర్పస్ వర్కర్ల జీతాల చెల్లింపు, కచ్చితంగా చెల్లించాల్సిన సొమ్ము మినహాయించి మిగిలిన నిధులతో ప్రత్యేక అధికారి ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. అధికంగా సీసీ చార్జీలు వచ్చే గ్రామాలు వాటిని తగ్గించుకునేందుకు చర్యలు తీసుకోవాలని, అధికంగా కరెంటు వాడ వద్దని అన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీలలో వారం రోజులలో ఎక్కడ ప్లాస్టిక్ కనపడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం పట్ల స్పష్టమైన మార్పు కనిపించాలని, రోడ్ల పై చెత్తా చెదారం, ప్లాస్టిక్, రాళ్ళు, పెంట కుప్పలు ఏవి కనపడకుండా పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారులు మల్టీ పర్పస్ వర్కర్ల ద్వారా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో ప్రతిరోజు ట్రాక్టర్ ద్వారా డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ చేసుకుంటూ కాంపోస్టు షెడ్లకు తరలించాలని మరియు వర్మీ కంపోస్టు తయారు చేయాలని తెలిపి ఉన్నారు.అంగన్వాడి కేంద్రాలలో ఏవైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. శ్రీరాంపూర్ గ్రామంలో ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు గ్రామంలో నిర్మాణం పూర్తి చేసిన ఇండ్లకు పన్ను వసూలు ప్రారంభించాలని తెలిపారు.అక్టోబర్ నెలలో అన్ని గ్రామాలలో 80 % శాతం పన్నులు వసూలు చేయాలని కలెక్టర్ ఆదేశించినారుఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి వేణు గోపాల్, ఎంపీడీవోలు ,ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పీజీ కోర్సుల అనుమతి సాధన దిశగా పటిష్ట కార్యాచరణ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలలో పిజి కోర్సులు ప్రారంభించాలని, ఆ దిశగా జాతీయ మెడికల్ కౌన్సిల్ నుంచి అనుమతుల సాధనకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం , వైద్య కళాశాల ఆసుపత్రి నిర్వహణ పై నిర్వహించిన సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండంలో ఉన్న సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలలో ఎంబిబిఎస్ కోర్సు ప్రస్తుతం నడుస్తుందని, భవిష్యత్తు కాలంలో పీజీ కోర్సులు సైతం మన కళాశాలలో ప్రారంభించేందుకు వీలుగా జాతీయ మెడికల్ కౌన్సిల్ నుంచి అనుమతులు పొందేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పటిష్ట కార్యాచరణ రూపొందించుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.పీజీ కోర్సులు ప్రారంభించేందుకు వైద్య కళాశాలల్లో చేపట్టాల్సిన మార్పులు, అనుమతుల పొందే సమయంలో ఎదురయ్యే సవాళ్ళు, అవసరమైన ఫ్యాకల్టీ, క్లినికల్ మెటీరియల్ మౌలిక వసతులు మొదలగు అంశాలను కలెక్టర్ సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు జారీ చేశారు. వైద్య కళాశాలలో పీజీ కోర్సుల ఏర్పాటు దిశగా తీసుకోవాల్సిన చర్యల అంశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ, జిల్లా వైద్య విధాన పరిషత్ సంపూర్ణ సహకారం అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. రామగుండం వైద్య కళాశాల పరిధిలోని ఆసుపత్రిలో రోగులతో ఆసుపత్రి సిబ్బంది ప్రవర్తించే తీరు తదితర అంశాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సమీక్షలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు సింగ్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, గోదావరిఖని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ దయాల్ సింగ్, వైద్య కళాశాలలో అన్ని విభాగాల హెచ్ఒడి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం



పాలేరులో విస్తృతంగా పర్యటించిన తెలంగాణ రాష్ట్ర సభ్యత సహ కన్వీనర్ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి. పాలేరు నియోజకవర్గం కుసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లో విస్తృతంగా పర్యటించి సభ్యత నమోదు గురించి సమీక్ష సమావేశాలు నిర్వహించి భూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జీల ను స్వయంగా కలిసి వారు చేసిన సభ్యత్వాన్ని సమీక్షించటం జరిగింది ప్రతి బూతులో 200 మంది సభ్యులతో రాష్ట్ర పార్టీ ఇచ్చిన ఫార్మేట్లో పూర్తిచేసి ఈనెల 20వ తారీకు లోపులో పూర్తి చేయాలని వారు చెప్పారు.ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చని కారణంగా తెలంగాణ ప్రజలు అత్యధికంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఇటీవల వెలువడిన ఎన్నికల ఫలితాలు కాశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో సాధించినటువంటి విజయం కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని నింపిందని అందరు కూడా భారతీయ జనతా పార్టీ ఈసారి తెలంగాణ రాష్ట్రంలో అధికారం రావాలని కోరుకుంటున్నారని వారు అన్నారు ఖమ్మం జిల్లాలో ఇటీవల సంభవించిన వరదల వల్ల జరిగిన నష్టాన్ని ఇంతవరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకపోవడం చాలా దారుణం అని ఈ జిల్లా ముగ్గురు మంత్రులు ఉతుత్త పర్యటనలు చేస్తున్నారు కానీ ప్రజలకు, రైతులకు, యువతకు, మహిళలకు ఎటువంటి ప్రభుత్వ పథకాలు ఇవ్వటం లేదని రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదు ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఇందిరమ్మ కమిటీలు అంటూ మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వేసుకుంటూ అర్హులైన లబ్ధిదారులకు కాకుండా ఏకపక్షంగా ప్రభుత్వ పథకాలు ఇప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని కేంద్రం నుంచి వచ్చే ప్రతి పథకం కుల మత పార్టీలకు రైతంగా లబ్ధిదారులకు నేరుగా అందిస్తున్న ప్రభుత్వం నరేంద్ర మోడీ నేతృత్వంలో జరుగుతుందని దాన్ని చూసి నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఈ రాష్ట్రం ప్రభుత్వానికి ఇక్కడ ఉన్న స్థానిక ప్రజా ప్రతినిధులకు సూచనలు సలహా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కోటి హనుమంతరావు నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడ్డం వెంకటేశ్వర్లు కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి గుండా ఉపేందర్ రెడ్డి, వేణు, నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి సూర్యపల్లి జ్ఞాన రత్నం గోవిందరావు సూరిబాబు ఖమ్మం రూరల్ ప్రధాన కార్యదర్శి లంకపల్లి సాగర్ జిల్లా గిరిజన మోర్చా కార్యదర్శి బాణ్య నాయక్ మరి కొంతమందిని భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు

పిల్లలు మాల్ న్యూట్రిషన్ తగ్గించేందుకు పక్కా చర్యలు... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అంగన్వాడి సహాయకుల పదోన్నతుల జాబితా శనివారం నాటికి సమర్పించాలి
ప్రీ స్కూల్ పాఠ్యాంశ సిలబస్ ను కట్టుదిట్టంగా అమలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలు మాల్ న్యూట్రిషన్ తగ్గించేందుకు పక్కా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అంగన్ వాడి కేంద్రాల పనితీరు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, పూర్వ విద్యా కేంద్రాల ఏర్పాటుకు అంగన్వాడీ టీచర్లకు అందించిన శిక్షణ మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో పదోన్నతలు రావాల్సిన అంగన్వాడి సహాయకుల జాబితా వివరాలను శనివారం నాటికి అందజేయాలని కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల మాల్ న్యూట్రిషన్ తగ్గించేందుకు పక్కా చర్యలు తీసుకోవాలని, పిల్లల ఎదుగుదలను పూర్తి స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో సామ్ (బరువు తక్కువ) , స్టంట్ (ఎత్తు తక్కువ) పిల్లలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు బాలామృతం ప్లస్ పోషకాహారం అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందించిన కరదీపిక ,ప్రియదర్శిని ప్రకారం పిల్లలకు పాఠ్యాంశాల సిలబస్ బోధన జరగాలని అన్నారు. ప్రీ స్కూల్ నిర్వహణ ను సూపర్వైజర్లు నిరంతర తనిఖీలతో పర్యవేక్షించాలని, అంగన్వాడి టీచర్లకు అవసరమైన శిక్షణ, సలహాలు ఎప్పటికప్పుడు అందించాలని, పిల్లలకు వినూత్న పద్ధతులలో పాఠ్యాంశాలు బోధించే అంశం లో అంగన్వాడీ టీచర్లచే అవసరమైన యాక్టివిటీస్ చేయించాలని కలెక్టర్ తెలిపారు.ఎస్.ఎస్.ఎఫ్.పి ప్రోగ్రాం మైక్రో ప్లానింగ్ ఇంప్లిమెంటేషన్ చేసి హెల్త్ డిపార్ట్మెంట్ పోర్టల్ లో అందరి పిల్లల వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్.బీ.ఎస్.కే బృందం సందర్శన చేసిన సమయంలో ఏ పిల్లవాడు మెడికల్ అసెస్మెంట్ కు దూరం కాకుండా చూడాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,సిడిపిఓ కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు జిల్లా కమిటీ

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/అక్టోబర్ 16:-

చిన్నంబావి మండలం పెద్దమరు గ్రామంలో అక్టోబర్ 27న జరిగే మాలల ఆత్మగౌరవ సభ పోస్టర్లను మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేట్టి ఆవిష్కరించారు అనంతరం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేట్టి మాట్లాడుతూ మాలల వల్లనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిదాని, ఇందిరాగాంధీ కాలం నుంచి నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరకు మాలలు కాంగ్రెస్ కి అండగా ఉన్నారు కానీ సీఎం రేవంత్ రెడ్డి గారు %ాజ% వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో ప్రకటన చేయడం అమలు చేయడం కోసం మంత్రి వర్గ ఉప సంఘము వేయడం వలన మాలల విశ్వాసని కోల్పోయారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలల బలం ఏంటో తెలుస్తోంది అని ధ్వజమెత్తారు. వెంటనే మంత్రి వర్గ ఉపసంఘం రద్దు చేసి జ్యూడిషియల్ కమిషన్ వేసి క్షేత్ర స్థాయిలో 6 నెలలు పర్యటించి %ాజ% కులాల ఆర్థిక రాజకీయ సామాజిక పరిస్థితులపే సమగ్ర అధ్యానం చేసి %ాఎ% కులాల అభివృద్ధికి తొడుపడే నివేదిక ఇవ్వాలని సూచించారు. విభజన కంటే ముందు 2011 జనాభా లెక్కలను కాకుండా 2024 జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని అలాగే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత ప్రభుత్వ సంక్షేమ పథకాలను దళిత బంధు, మూడెకరాల భూమి వంటి పథకాలు %ాజ% ఉప కులాల ఎవరికి ఎక్కువ లబ్ధి జరిగింది అనె కోణంలో విశ్లేషణ చేయాలి. వెనుకబడిన వర్గాలలో 15% రిజర్వేషను %ాజ% జనాభా ప్రకారం రిజర్వేషన్ శాతాన్ని పెంచాలి కానీ పంచడం ఏంటని ప్రశ్నించారు ? %ాజ% వర్గీకరణ అనుకూల అసెంబ్లీ తీర్మానం వెనక్కి తీసుకొని రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేదంటే అసెంబ్లీ ముట్టడి చేయడానికైనా వెంకడమని రాష్ట్ర ప్రభుత్వంని హెచ్చరించారు. %ాజ ాు% రాజాధికారం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీవారి, గడ్డం శ్రీనివాసులు, గడ్డం నరహరి, గడ్డం మద్దిలేట్టి, దాసరి వెంకటస్వామి, దాసరి బాలరాజు, గడ్డం శివుడు, గడ్డం తిరుపతయ్య,దాసరి విష్ణు వర్ధన్ ,గడం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల నియోజకవర్గానికి వంతెనల నిర్మాణ ల కోసం 14.30కోట్ల నిధులు కేటాయింపు

రేవంత్ రెడ్డి సీతక్కల కు కృతజ్ఞతలు తెలిపిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు కృష్ణారావు ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల్లో వంతెన నిర్మాణం కోసం 14 కోట్ల 30 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు తెలిపారు. బుధవారం రోజున పత్రికల వారితో మాట్లాడుతూ నియోజకవర్గంలోని కోరుట్ల విలీన గ్రామమైన ఎకిన్ పూర్ సంగేమ్ గ్రామాల మధ్య వంతెన నిర్మాణం కోసం ఒక కోటి 50 లక్షల రూపాయలు కోరుట్ల జంబి గద్దె సంగేమ్ మధ్యన మూడు కోట్ల 80 లక్షల రూపాయలతో హై లెవెల్ వంతెనల నిర్మాణం దీంతోపాటు మెట్టుపల్లి మండలంలోని కొండ్రికర్ల కోనరావుపేట మధ్యలో పెద్దవాగు పై నాలుగు కోట్ల రూపాయలతో హై లెవెల్ వంతెన నిర్మాణం ఇదే మండలంలోని పెద్దాపూర్ రామారావు పల్లె మధ్యలో రెండు కోట్ల 80 లక్షల వ్యయంతో వంతెన నిర్మాణం మల్లాపూర్ మండల కేంద్రం నుండి వడ్డెర కాలనీ మధ్యలో రెండు కోట్ల 20 లక్షల వ్యయంతో వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయనిఅన్నారు ఈ నిధులు మంజూరు చేసిన తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కలకు ఈ సందర్భంగా జువ్వడి నరసింగరావు జువ్వాడి కృష్ణారావులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు

కాంగ్రెస్ అసత్య ప్రచారాలకు ఓటుతో బుద్ధిచెప్పిన ప్రజలు

హర్యాణా, జమ్ము ఎన్నికల్లో కాంగ్రెసుకు పరాభవం..
బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

అంతర్జాతీయంగా దేశంపై విషం చిమ్ముతున్న కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి హర్యాణా, జమ్ముకాశ్మీర్ ప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెప్పారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కార్యాలయంలో ఇంచార్జీలతో సమీక్షా సమావేశం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్రమోదీ చతురతకు తిరుగులేదని రెండు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలు మరోసారి నిరూపించాయని ఆనందం వ్యక్తం చేశారు. దేశభద్రతను సైతం ఉగ్రవాదులకు ఫణంగా పెట్టడానికి కూడా కాంగ్రెస్ పార్టీ వెనకాడబోదని,అలాంటి పార్టీని ప్రజలు తరిమికొడుతున్నారని అభిప్రాయపడ్డారు. ఆలయాలపై దాడులు అమానవీయం.కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉన్న తెలంగాణా రాష్ట్రంలో నిత్యం ఏదో ఒకచోట హిందూ దేవాలయలపై దాడులు పరిపాటి అయ్యాయని దుగ్యాల మండిపడ్డారు. దేవీదేవతల విగ్రహాలను ధ్వంసం చేసే వారిపై చర్యలు తీసుకోవడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలం అయ్యారని ఆగ్రహించారు. ప్రతీబూతులో 2వందల సభ్యత్వాలు.అతిత్వరలో స్థానిక సంస్థల ఎలక్షన్లకు నగారా మోగే అవకాశముందన్న ప్రదీప్, అందుకు తగ్గట్టు ప్రతీబూతులో కమిటీ బలోపేతంపై దృష్టి సారించాలని కార్యకర్తలకు సూచించారు. 2వందలకు తగ్గకుండా సభ్యత్వాలు చేయించాలని దిశానిర్దేశనం చేశారు. జిల్లాలోని నాలుగు నగరపాలికలను గెలుచుకునేలా ప్రణాళికలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ అసెంబ్లీ సభ్యత్వ ప్రముఖ్ పొల్సాని సంపత్ రావు స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ రూపురెడ్డి ఆదిరెడ్డి మరియు నాయకులు సభ్యత్వ నమోదు ఇంచార్జీలు, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

మేడారం వన దేవతలు సమ్మక్క, సారలమ్మ తల్లులను దర్శించుకున్న అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు అక్టోబర్ 16: మంత్రి కొండా సురేఖ, మురళీధర్ రావు దంపతులతో పాటు, వారి కూతురు సుస్మిత పటేల్, అల్లుడు అభిలాష్, మనవడు శ్రీయాన్ష్ మురళీకృష్ణతో కలిసి అమ్మవార్లను దర్శించుకుని, నిలువెత్తు బంగారం సమర్పించారు.తమ మనవడి తలనీలాలు సమర్పించిన అనంతరం సమ్మక్క సారక్కల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క పూజారులు మంత్రిగారికి అమ్మవార్ల చీరె, పసుపు కుంకుమలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, సమ్మక్క సారక్క జాతరను జాతీయ పండుగగా గుర్తించే దాకా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు వదలదని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన జాతరను దిగ్విజయ వంతంగా చేపట్టిందని గుర్తు చేశారు. దేవాదాయ శాఖ తరఫున మంత్రిగా తాను, గిరిజన బిడ్డ, మంత్రి సీతక్క సమ్మక్క సారక్క తల్లుల జాతర ప్రాంత అభివృద్ధి కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు. తమ కులదైవమైన సమ్మక్క సారక్కలను ప్రతి యేడు దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగు తున్నదని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్రం ప్రగతి బాటలో పయనించాలనీ, రాష్ట్ర ఆర్థిక కష్టాలు గట్టెక్కాలనీ మంత్రి సురేఖ ప్రార్థించారు. రాష్ట్ర ప్రదాత అయిత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశయాల సాధనకు వనదేవతలు శక్తిసామర్థ్యాలను ప్రసాదించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.

పేర్వాల చంద్రా రెడ్డి మృతి బాధాకరం

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :

డిండి మండలం వావిల్ కోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ఉప సర్పంచ్ పేర్వాల చంద్రా రెడ్డి మరణించడం చాలా బాధాకరమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం అయన స్వగృహంలో చంద్రా రెడ్డి భౌతిక కయానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,అయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని వేడుకున్నారు.ఆయన వెంట నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,లోకాసాని శ్రీధర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు ఉన్నారు.

అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ :

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

DISTRICT VIGILANCE & MONITORING
COMMITTEE MEETING
MULUGU DISTRICT
DISTRICT SCHEDULED CASTE DEVELOPMENT - MULUGU

ములుగు అక్టోబర్ 16: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని.. బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో, జరిగిన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అట్రాసిటీ కేసుల పెండింగ్, పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్వివిధ అంశాలపై చర్చించి, కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.సమావేశంలో భాగంగాజిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మణ్ నాయక్, గత సమావేశంలో చర్చించి తీసుకొన్న చర్యల గురించి వివరిస్తూ 36 కేసు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు.వెంకటాపూర్, మంగపేట మండలాల్లోని లాండ్ కేసు లను ఎంక్వైరీ చేయాలని తహసిల్దార్ లు అదేశించినారు. ఎస్, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నూతన సభ్యులను నియమించినారు. 1. జన్ను రవి 2. చింతకృష్ణ. 3. బానోత్ రాము నాయక్. 4. మురుకుట్ల నరేందర్. 5. సునర్కని రాంబాబుఇట్టి సమావేశం ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించా లని డి ఎస్ సి డి ఓ. ను కలెక్టర్ ఆదేశించినారు.క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు. ఎస్సి ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో అందిస్తున్న మెనూ ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకుని సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. డి ఎస్ పి డి సి ఆర్ బీ రాములు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు.ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డి ఏ ఓ సురేష్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, బి సి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, విజిలెన్సు, మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి, సునర్కాని రాంబాబు, ముర్కుట్ల నరేంద్ర,చింతా కృష్ణ, బానోత్ రాము నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎంఆర్పిఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర సదస్సుకు హాజరైన జాతీయ నాయకులు

PS, MSP మరియు అనుబంధ సంఘాల
రాష్ట్ర కార్యవర్గ సద

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ లో ఎంఆర్ఎల్ ,ఎం ఆర్ ఎస్ పిఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గారు ముఖ్య అతిథిగా ఎస్సీ వర్గీకరణ అమలుకై భవిష్యత్ పోరాట కార్యాచరణ అజెండా పై జరుగుతున్నఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర సదస్సుకు హాజరైన ఎం ఎస్ పి జాతీయ నాయకులు వేల్పూర సూరన్న మున్నూరు కాపు,ఉమ్మడి జిల్లా నాయకులుఎం ఎస్ పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ,ఎం ఎస్ పి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతకుల రాజన్న మాదిగ,మేడి శంకర్ మాదిగ తదితరులతో యాదాద్రి భువనగిరి జిల్లాఎమ్ ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,సుంచు ప్రేమ్ మాదిగ,చల్లూరి నాగరాజు మాదిగ,మైలారం బాబు మాదిగ,సుంచు జశ్వంత్ మాదిగ, ఎరసాని గోపాల్ మాదిగ,బొజ్జ దేవయ్య మాదిగ,మాసారపు వెంకన్న మాదిగ, ముల్కలపల్లి రవి మాదిగ,తదితర నాయకులు పాల్గొన్నారు.

జంగాలపల్లి గ్రామంలో విష జ్వరంతో ఆర్టీసీ డ్రైవర్ మృతి

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు అక్టోబర్ 16: విష జ్వరంతో ఆర్టీసీ డ్రైవర్.నీరటి సమ్మయ్య (54) మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా, ములుగు మండలం, జంగాలపల్లి లో చోటు చేసుకుంది, దీనికి సంబంధించిమృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ములుగు మండలం, జంగాలపల్లి గ్రామానికి చెందిన నీరటి సమ్మయ్య ఆర్టీసీలో. వరంగల్ టు డిపోలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గత వారం రోజుల క్రితం జ్వరం రాగా, గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ములుగు ఆసుపత్రిలో చూపించగా, రక్త కణాలు తక్కువగా ఉన్నాయి. మెరుగైన వైద్యం కోసం హనుమకొండకు తీసుకెళ్ళ మని చెప్పగా, కుటుంబ సభ్యులు హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయిస్తుండగా, ఒకసారి గా పరిస్థితి విషమించి సమ్మయ్య మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్స్ సమ్మయ్య జ్వరంతో మృతి చెందిన విషయం జంగాలపల్లి గ్రామంలో తెలియడంతో, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య, కుమారుడు కుమార్తె ఉన్నారు .అందరితో కలివిడిగా స్నేహ పూర్వకంగా ఉండే తమ మిత్రుని కోల్పోవడంతో ఆర్టీసీ మిత్రులు, గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోండి. మెదక్ కలెక్టర్.

ప్రజా గొంతుక న్యూస్ డిస్క్,అక్టోబర్ 16:

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం గ్రాడ్యుయేట్లు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కలెక్టర్ రాహుల్ రోజ్ సూచించారు. ఉమ్మడి కరీంనగర్, మెదక్ , ఆదిలాబాద్ నిజాంబాద్ జిల్లాలకు చెందిన గ్రాడ్యుయేట్లు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని మెదక్ కలెక్టరేట్లో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. 2021కు ముందు పాసైన డిగ్రీ మెమో, ప్రొవిజినల్, ఆధార్ కార్డు,ఓటర్ ఐడి,పాస్ ఫోటో, ఈమెయిల్, ఫోన్ నెంబర్ సమాచారంతో దరఖాస్తు చేసుకోవాలని గ్రాడ్యుయేట్లుకు తెలిపారు.

అభివృద్ధికి కృషి చేస్తున్న కొమ్మూరి

ఇంటింటికి కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అందుతాయి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంతెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంటింటికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు చేరుతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ద్వారానే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మట్టి రోడ్ల తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బిటి రోడ్లు ఏర్పాటు చేయాలని, మంజూరు కోసం మంత్రి సీతక్కను కలిసి నిధులు మంజూరు చేయించారని అన్నారు. కానీ టిఆర్ఎస్ నాయకులు మా ఎమ్మెల్యే నిధులు మంజూరుకు కృషి చేశాడు అని అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటే జనగామను అభివృద్ధి చేయలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు ,500 కే గ్యాస్ ,ఉచిత కరెంటు,రైతు రుణమాఫీ ఇంకా రానున్న రోజులలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి ఇంటింటికి ఈ పథకాలు చేరుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే ఇన్ని పథకాలు అమలుచేసి ఇది ప్రజల పాలన ప్రజా ప్రభుత్వమని నిరూపించుకుందని అన్నారు.

బిఆర్ఎస్ నాయకుల మాటలు విడ్డూరం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

అభివృద్ధి ప్రదాత,జనగామ డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్, అభివృద్ధి ప్రదాత కొమ్మూరి ప్రతాపరెడ్డి చొరవతో బండ నాగారం టు కట్కూర్ ,కేసిరెడ్డిపల్లి టు గోపరాజు పల్లి బీటీ రోడ్లో మంజూరు చేయించిన ఘనత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ది అని అన్నారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ ఇంచార్జ్ కొమ్మురి ప్రతాపరెడ్డి పంచాయతీ శాఖ మంత్రి సీతక్క తో మాట్లాడి మంజూరు చేపిస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులు మా ఎమ్మెల్యే నిధులు తెచ్చిండు మా ఎమ్మెల్యే మంజూరు చేయించుండు అని మాట్లాడుతున్న మాటలు విడ్డూరంగా ఉన్నాయని అన్నారు. జనగామ ప్రాంతం అభివృద్ధి చెందాలి అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తోనే సాధ్యమని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు మేమే చేశాము మేమే చేశాం అంటున్నారు తప్ప వారు చేసిన అభివృద్ధి ఎక్కడ లేదు అని అన్నారు. స్థానికేతురుడు అయిన పల్లా రాజేశ్వర్రెడ్డి కి జనగామ నియోజకవర్గం నీ అభివృద్ధి చేయాలని పట్టింపు లేదు అని అన్నారు. మునిగిపోతున్న బిఆర్ఎస్ పార్టీని కాపాడుకోవాలని తపన తప్ప అభివృద్ధి చేయాలన్న ఉద్దేశం ఎమ్మెల్యేకు లేదని అన్నారు.

అక్టోబర్ 21 నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు...

పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐ.పీ.ఎస్., (ఐజీ)

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ తేది: 21-10-2024 నుండి 31-10-2024వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐ.పి.ఎస్., (ఐజీ) తెలియజేశారు. ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక వినియోగం, ప్రజల రక్షణ లో పోలీసుల సేవలు, పోలీసులు చేసిన ప్రతిభ, త్యాగాలు మొదలగునవి విషయాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది. ఆన్లైన్ లో %ష్ట్రజూం://టశీతీఎం.స్త్రశ్రీవ/అచీజర్6్5మోజీయెెౌ8ఔ1ఖయి%7 ఈ వెబ్ సైట్ ద్వారా వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుంది. వ్యాసరచన పోటీలు మూడు భాషల్లో అనగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో అభ్యర్థులు పాల్గొనవచ్చును. వ్యాసరచన పోటీలు కేటగిరీల వారిగా కేటగిరి-1 స్టూడెంట్స్ కు ఇంటర్మీడియట్ వరకు జ్యూడిషయస్ సాగెస్ అఫ్ మొబైల్ విచక్షణతో కూడిన మొబైల్ వాడకం కేటగిరి-2 డిగ్రీ అండ్ %ఖుఎశీజవ% స్టూడెంట్స్ కు మై రోల్ ఆన్ మేకింగ్ తెలంగాణ డ్రగ్ ఫ్రీ స్టేట్ (తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర) అనే అంశాల మీద విద్యార్థులకు "ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వర్తించడం జరుగుతుంది ఆన్లైన్లో 24 అక్టోబర్ 2024 వరకు సమర్పించవచ్చును. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు అభ్యర్థులను కమిషనరేట్ లోబహుమతుల ప్రధానం చేసి, తదుపరి ఈ ముగ్గురు అభ్యర్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో, కమీషనరేట్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సంపాదించాలని అన్నారు పోలీసులకు వ్యాసరచన పోటీలు: కేటగిరి-1 కానిస్టేబుల్ అధికారి నుండి ఏ ఎస్.ఐ స్థాయి అధికారి వరకు..మై రోల్ ఇన్ ఇంప్రూవింగ్ పోలీస్ ఇమేజ్ ఇన్ సొసైటీ సమాజంలో పోలీసు ప్రతిష్టను మెరుగుపరచడంలో నా పాత్రకేటగిరి-2 ఎస్.ఐ స్థాయి అధికారి మరియు పై స్థాయి అధికారులకు సౌండ్ మైండ్ ఇన్ ఏ సౌండ్ బాడీ (దృఢమైన శరీరంలో దృఢమైన మనసు) వ్యాసరచన పోటీలు నిర్వహించబడతాయని తెలియజేశారు. ఈ వ్యాసరచన పోటీలను తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ భాషలలో నిర్వహించాలని, 500 పదాలకు మించకుండా వ్యాసరచనలో పాల్గొని, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి అవార్డుల ప్రధానం మరియు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత లభిస్తుందని తెలియజేశారు. రక్తదాన శిబిర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పోలీస్ అమరవీరుల స్మరిస్తూ పోలీస్ వారి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహణ మరియు పోలీస్ అమరవీరుల కుటుంబాలకు దగ్గరికి వెళ్లి వారి త్యాగాలకు గుర్తుగా నివాళులు అర్పించడం జరుగుతుంది. షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు, పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ, ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గించకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని, ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫోటోలను, వీడియోలను కమీషనరేట్ లో బహుమతి ప్రధానం చేస్తూ, రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఫోటోలు, వీడియోలు ఈనెల తేది: 20-10-24 లోపు స్పెషల్ బ్రాంచ్ (ఎస్బి) కార్యాలయంలో అందించాలి.

ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పబ్లిక్ స్థలాల్లో, పోలీస్ అమరవీరుల గురించి తెలుపుతూ పోలీస్ కళా బృందం తో పాటల కార్యక్రమాలు నిర్వహించడం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిదిలోని ప్రధాన కూడళ్ళ వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ నెల అక్టోబర్ 21న పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు "పోలీస్ అమరవీరుల సంస్మరణ లో ఘనంగా నివాళులు అర్పిస్తూ "స్మృతి పరేడ్", పోలీస్ ఫ్లాగ్ డే" కార్యక్రమాలు నిర్వహిస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐ.పీ.ఎస్., (ఐజీ) తెలియజేశారు.

కొమ్మూరి చొరవతో పలు గ్రామాలకు బిటీ రోడ్లకు మహర్దశ

బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

బండ నాగారం టు కట్కూర్, కేసిరెడ్డి పల్లె టు గోపరాజు పల్లి గ్రామాలకు బిటి రోడ్డు మంజూరు చేయించిన జనగామ డిసిసి అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇంచార్జి, కొమ్మూరి ప్రతాపరెడ్డి కి బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మండలంలో నియోజకవర్గంలో మట్టి రోడ్ల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆలోచించిపంచాయతీరాజ్ మంత్రి వర్యులు సీతక్క గారికి తెలియజేసి జీవోను మంజూరు చేయించడంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి కృషి చెప్పలేనిదని అన్నారు. వారు జనగామ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. వారి నాయకత్వంలో జనగామ ప్రాంతం మరింత అభివృద్ధి చెందబోతుందని అన్నారు. నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు.

కొమ్మూరి తోనే జనగామ నియోజక వర్గ అభివృద్ధి

నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామడిసిసి అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి చొరవతో జనగామ నియోజకవర్గంలో లక్షల విలువగల నూతనబీటీ రోడ్లకు మరియు మరమ్మతులకు అనుమతి లభించింది..జనగామ నియోజకవర్గంలో కొత్త బీటీ రోడ్లకు కావలసిన నిధులు రావడం వెనక డిసిసి అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , పంచాయతీరాజ్ మంత్రి వర్యులు సీతక్క గారిని నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క స్పందించి కావలసిన నిధులు సమకూర్చుతూ జీవోను రిలీజ్ చేయడం జరిగింది. అని నీయోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటీ నరేష్ పేర్కొన్నారు మరియు జీవో వెలువడగానే కాంగ్రెస్ నేతలతో పాటు నియోజకవర్గ ప్రజలు మంత్రి సీతక్క,కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది..

అంగరంగ వైభవంగా బయలుదేరిన కనకదుర్గమ్మ

సురా నాయక్ తండ కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి//మంద అశోక్

al, Telangana Oct 16, 2024, 19:45

సూరా నాయక్ తండా కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ దగ్గర కొలువుదీరిన కనకదుర్గమ్మ నవరాత్రులు ముగించుకుని అంగరంగ వైభవంగా డప్పు వాయిద్యాలతో మహిళల కోలాటాలతో బయలుదేరిన కనకదుర్గమ్మ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బిపి నాయక్, మాజీ సర్పంచ్ సైదా నాయక్, బిజెపి నాయకులు గూగుల్ నాగేశ్వరరావు, కనకదుర్గమ్మ కమిటీ సభ్యులు గూగుల్ వేణుగోపాల్, గుగులోతు వెంకటేశ్వర్లు, ఆవేటి చక్రవర్తి, గోపాలకృష్ణ, జై కృష్ణ, శివాజీ, బాలకృష్ణ, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం

16/10/2024 09:09

పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన శ్రీపతి పుష్ప కుటుంబానికి పోతుల రాములు యాదవ్ ఆర్థిక సహాయంగా 5 వేల రూపాయలు , పాల బాలమ్మ కుటుంబానికి పోతుల రాములు యాదవ్ ఆర్థిక సహాయంగా 5 వేల రూపాయలు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు పోతుల రాములు యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కో క్కల కొండబాబు ,బుడిగె రామచంద్రం, వస్పరి నరసింహులు కాన్రాజు బిక్షపతి దత్రపు లాజర్ దేవయ్య నర్మెట్ట బాలరాజు కో కోక్కల లకొండ లింగం నీల పాపయ్య మామిడి ఐలయ్య శ్రీపతి అనిల్ , దత్రపు లాజర్ కో క్కల కొండ లింగయ్య నీల పాపయ్య శ్రీపతి అనిల్ కాన్రాజు బిక్షపతి దత్రపు దేవయ్య బడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నో సంవత్సరాల కళ నెరవేర్చిన మహా నాయకుడు పల్లా

బండనాగరం నుండి కట్కూరు గ్రామానికి బీటి రోడ్డు మంజూరు

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపీపీ

ప్రజా గొంతుకబచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలంలోని బండనాగరం నుండి కట్కూరు గ్రామానికి బీటి రోడ్డు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి రెండు గ్రామాల ప్రజల తరపున మాజీ ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు కృతజ్ఞతలు తెలియజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల కళ నెరవేర్చిన మహా నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి అని, ఈ రోడ్డు ద్వారా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిసి, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు మంజూరు చేయించి మాట నిలుపుకున్న మహ మహానేత అని మాజీ ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు కృతజ్ఞతలు తెలిపారు, రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.

బీసీ కమిషన్ మెంబర్ బాల లక్ష్మిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మిని బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి,పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాలకిషన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శాలువాలతో సన్మానించారు. అనంతరం అమరవీల స్తూపం వద్ద అమరవీరులకు ఘన నివాళులర్పించారు.

చిన్నారిని ఆశీర్వదించిన బీసీ కమిషన్ మెంబర్

బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎస్వీ ఫంక్షన్ హాల్లో జరిగిన సారి ఫంక్షన్ లో బెజాడి రామ్ రెడ్డి దంపతుల కూతురుని బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కోదూరి మహాత్మ చారి, పిన్నింటి నారాయణరెడ్డి, జంగిటి నరేష్, జ్యోతిబాస్కర్, ఆముదాల మల్లారెడ్డి ,అల్వాల ఎల్లయ్య,ఎండి మసూద్, చెరుకురి శ్రీనివాస్, ఎద్దు హరీష్, కంఠం కరుణాకర్, జంగిలి స్వామి ,మోహన్ రెడ్డి ,తిరుపతి రెడ్డి ,నీల రమేష్ , మహిళ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పాల్గొన్న జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

vivo V29
Oct 16, 2024, 11:21

మండలంలోని పెంబర్తి,గానుగుపహాడ్ గ్రామాల్లో పిఎసిఎస్ సెంటర్ ద్వారా వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హామీ మేరకు సన్న వడ్లకు మద్దతు ధరపై క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,జనగామ పిఏసిఏస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి,సిఇఒ రామ్మోహన్,

జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,చీటకోడూర్ పిఎసిఎస్ చైర్మన్ చిర్ర శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు,సుంకరి శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ శీలం కొండల్ రెడ్డి, బంగిమఠం నాగభూషణం,జనగామ పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు మోటే శ్రీనివాస్,పెంబర్తి గ్రామ శాఖ అధ్యక్షులు బంద్రు సిద్ధులు,రేపాల కోటేశ్వరరావు,సంకటి యాదగిరి, అంబాల సంపత్,సంకటి రామచంద్రం,నాగరాజు,వంచ భాస్కర్ రెడ్డి,గండికోట మహేష్,జనగామ మండల యూత్ నాయకులు ప్రకాష్ యాదవ్,రఘు,పృధ్వీరాజ్, హమాలి సంఘం అధ్యక్షులు శానబోయిన గణేష్,బండ నరసింహులు,వెంకటేష్,మధు,గానుగు పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కెర యాదగిరి,మాజీఉపసర్పంచ్ రవీందర్,మాజీ ఎంపీటీసీ రాములు,నరసింహారెడ్డి,మారబోయిన ప్రకాష్,ఆనంద్,గోనేలమల్లేష్,ఆంజనేయులు,సిద్ధప్ప,రెడ్డబోయినసరసయ్యకమలాకర్,యాసిన్, చింటూ,మధు,రవి,కార్తీక్,మల్లయ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.